# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 243 | హైదరాబాద్ | శనివారం 21-03-2026 | పేజీలు : 12 | వెల : 1.00





పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు
రంజాన్ శుభాకాంక్షలు -ఎడిటర్


## కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్లు..

### బడ్జెట్‌లో తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన



- తెలంగాణలో కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్ల మంజూరు
- బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడి
- అర్హులైన లబ్ధిదారులను గ్రామ, వార్డు స్థాయిలో గుర్తింపు
- వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అందనున్న ఆర్థిక భరోసా

11లో

## విద్యావిధానంలో మార్పులు..

# ఇక టెన్త్ పరీక్షలు ఉండవు

- ఫోన్ ట్యాపింగ్, జీవన్ రెడ్డి వ్యవహారంపై కూడా స్పందించిన ముఖ్యమంత్రి
- ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు కొనసాగుతాయన్న ముఖ్యమంత్రి
- విద్యా విధానంలో మార్పులు తెస్తున్నామని వెల్లడి
- జీవన్ రెడ్డి వ్యవహారాన్ని టీపీసీసీ చీఫ్, ఇంచార్జ్ చూసుకుంటారని స్పష్టీకరణ

11లో



## ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు..

### ఐఆర్‌జీసీ అధికార ప్రతినిధి మృతి

11లో



- ఇరాన్ ఉన్నతాధికారులే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు
- ఐఆర్‌జీసీ అధికార ప్రతినిధి అలీ మహ్మద్ నయీనీ మృతి
- ఇది పిరికిపంద చర్య అని, ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరిక
- ఇటీవల ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి, జాతీయ భద్రతా మండలి కార్యదర్శి కూడా మృతి



## పట్టాలపైనే నిలిచిపోయిన

# హైదరాబాద్ మెట్రో రైళ్లు..

- నాగోల్ రాయదుర్గం మార్గంలో సాంకేతిక సమస్యలతో నిలిచిన రైళ్లు
- అరగంట సేపు రైళ్లలో తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు
- 30 నిమిషాల తర్వాత సాంకేతిక సమస్యను సరిదిద్దిన మెట్రో సిబ్బంది

11లో

## దేశంలో రెండు రోజులు ఈద్..

### కేరళలో నేడు, మిగతాచోట్ల రేపు!

11లో

## ఆన్‌లైన్ జూదానికి చెక్..

### మరో 300 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం వేటు



11లో

- ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌పై కేంద్రం కఠిన చర్యలు
- మరిన్ని అక్రమ వెబ్‌సైట్లు, యాప్‌లపై తాజాగా వేటు
- కొత్త ఆన్‌లైన్ గేమింగ్ చట్టం కింద కొనసాగుతున్న చర్యలు
- ఆర్థిక నష్టాలు, ఆత్మహత్యల నేపథ్యంలో కఠిన నిబంధనలు
- ఈ-స్పోర్ట్స్ , సురక్షిత గేమింగ్‌కు మాత్రం ప్రభుత్వ ప్రోత్సాహం


# అంతా బోగస్...

## తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన హరీశ్ రావు

11లో



- బడ్జెట్ తీవ్రంగా నిరాశ పరిచిందన్న హరీశ్ రావు
- సకల జనులకు దక్కింది గుండుసున్నా అని ఎద్దేవా
- అంకెల గారడీ, మాటల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమీలేదని విమర్శలు



## పెట్రోల్, డీజిల్ పై అధికారులను..

# అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

- ఇరాన్‌ఇజ్రాయిల్ యుద్ధం
- పెట్రోల్, డీజిల్ కొరత రాకుండా చూడాలని సీఎం ఆదేశం
- ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్‌జీ వంటి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సూచన
- అకాల వర్షాలతో రాష్ట్రంలో రూ.62 కోట్ల మేర పంట నష్టం అంచనా
- మొక్కజొన్న, వరితో పాటు ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం

11లో

# సంపాదకీయం

## ముందస్తు చర్యలతో భారత్ స్థిరం

గల్ఫ్ యుద్ధం కారణంగా అత్యంత ప్రభావితం అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటి. మన దేశంలో చమురు, ఎల్‌పీజీ వినియోగం పెరిగిన కారణంగా మన గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాం. దీంతో మనం కూడా ప్రభావితం అవుతున్నాం. 90 శాతం చమురు, ఎల్‌పీసీ 60 శాతం, ఎల్‌ఎన్‌జీ 50 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పూర్తిగా గల్ఫ్‌గా, చమురు ఉత్పత్తి దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా. బ్యాదల్ మాండెల్, ఆర్మూజ్ జలసంధిలో ఇబ్బందులు వచ్చినా ప్రభావితం అవుతున్నాం. కానీ తట్టుకుని నిలబడుతున్నాం. భారత్ గల్ఫ్ దేశాల నుంచి 90% క్రూడ్ ఆయిల్, 60% ఎల్‌పీజీ, 50% ఎల్‌ఎన్‌జీ దిగుమతి చేస్తోంది, ఇది రోజువారీ వినియోగాన్ని 5 మిలియన్ బ్యారెళ్లకు చేర్చింది. బ్యాబ్ ఎల్ మండబ్, స్ట్రెయిట్ ఆఫ్ హోర్మూజ్ జలసంధుల్లో దాడులు జరిగినా, రోజుకు 7?8 మిలియన్ బ్యారెళ్ల సరఫరా దెబ్బతింటుంది. ధరలు 20% పెరిగి బ్యారెల్‌కు 95 డాలర్లు దాటింది. దీని వల్ల దిగుమతి ఖర్చు వారానికి రూ. 15 వేల కోట్లు పెరిగింది. భారత్ ముందస్తున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఎక్కువ నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 25 రోజులకు సరిపోయే క్రూడ్ నిల్వలు, ఎల్‌పీజీ 30 రోజులకు, పెట్రోల్, డీజిల్ 25 రోజులకు, ఎల్‌ఎన్‌జీ పది రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వీటిని జాగ్రత్తగా వాడుకోవడం ద్వారా ప్రస్తుతం క్రైసిస్ నుంచి బయటపడే వీలు ఉంటుంది. భారత్ మూడు రకాలుగా ప్రయత్నం చేస్తోంది. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తోంది. రష్యా నుంచి 30 బిలియన్ బ్యారెళ్ల ఇంధనం దిగుమతి చేసుకుంటున్నాం. అంగోలా నుంచి 3.4 మిలియన్ బ్యారెళ్లు, కాంగో నుంచి 1.3 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. వీటిద్వారా మనపై యుద్ధ ప్రభావం తగ్గించుకుంటున్నాం. ఒక దేశంపై ఆధారపడకుండా 40 దేశాల నుంచి చమురు కొంటున్నాం. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న గల్ఫ్ దేశాల నుంచి 70 శాతం చమురు ఆగిపోయింది. అయినా ఇబ్బంది లేదు. దౌత్యపరంగా ఇరాన్‌తో మాట్లాడడంతో మన ఓడలు సురక్షితంగా భారత్‌కు వస్తున్నాయి. మోదీ అధికారంలోకి వచ్చాక మన స్ట్రాటజిక్ రిజర్వులు పెంచేందుకు ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దేశంలో మూడు ప్రాంతాల్లో చమురు నిల్వ చేస్తోంది. అండర్‌గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున చమురు నిల్వలు చేస్తోంది. భూమి ఉపరితలం నుంచి 500 మీటర్ల లోపల స్టోరేజీ కెపాసిటీ ఉంది. 10 ఏళ్ల క్రితం విశాఖపట్టణంలో ఏర్పాటు చేశారు. తర్వాత తమిళనాడులోని పాదూర్‌లో రిజర్వులు ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని మంగళూరులో కూడా నిర్వలు ఏర్పాటు చేశారు. విశాఖపట్టణంలో 60 మిలియన్ టన్నుల నిల్వల సామర్థ్యం ఉంది. మంగళూరులో 20 వేల టన్నులు, పాదూరులో కూడా 20 వేల టన్నులు నిల్వ సామర్థ్యం ఉంది. వార్షికంగా మనకు 31 మి.టి ఎల్‌పీజీ అవసరం ప్రస్తుతం 20% కొరత ఉన్నా, కమర్షియల్ (హోటల్స్, ఇండస్ట్రీలు) వాడకంపై 25% కోత పెట్టి 80% గృహావసరాలు (10 మి.టి.) రక్షించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ కనెక్షనుల గణనీయంగా ఇచ్చారు. ప్రస్తుతం 33 కోట్ల కనెక్షన్లు ఉన్నాయి. బాటలింగ్ స్టేషన్లు 23 మెట్రిక్ టన్నులకు పెంచారు. ఈ స్టేషన్లు 186 నుంచి 210కి పెంచాం. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు 13 వేల నుంచి 25 వేలకు పెరిగారు. వాడకం పెరిగింది. అందుకు తగినట్లుగా ఉజ్వల్ యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఒడిదుడుకులు ఉన్నా భారత్ తట్టుకుంటోంది. మిగతా దేశాలతో పోలిస్తే మనం ప్రభావితం కావడం లేదు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మాత్రం తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. మోదీ ప్రభుత్వ ముందచూపు ఇప్పుడు మనల్ని సురక్షితంగా ఉంచింది.

పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ మార్కెట్‌లో మారుతున్న పరిణామాల నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గ్యాస్ వినియోగాన్ని పొదుపుగా చేయాలని ఆమె చేసిన సూచనలు ఆసక్తిని రేపుతున్నాయి. ప్రజలు గ్యాస్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని కోరారు. ఇది కేవలం ఆర్థిక పొదుపు కోసమే కాకుండా, దేశ ఇంధన భద్రత దృష్ట్యా కూడా అవసరమని ఆమె పేర్కొన్నారు. ఉక్రెయిన్-రష్యా, ఇరాన్-అమెరికా మధ్య జరుగుతున్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా సహజ వాయువు సరఫరాపై ప్రభావం పడింది. దిగుమతి చేసుకునే గ్యాస్ ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వంపై భారం పడుతోంది. దేశీయంగా గ్యాస్ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలంటే వినియోగదారులు కూడా తమ వంతు బాధ్యతగా అనవసర వినియోగాన్ని తగ్గించాలని ఆమె సూచించారు. వంట గ్యాస్ పై ఆధారపడటం తగ్గించి, సౌర శక్తి లేదా ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ప్రజలు మళ్లాలని ఆమె కోరారు. పారిశ్రామిక రంగంలో కూడా గ్యాస్ వాడకంలో అత్యాధునిక సాంకేతికతను వాడి వృథాను అరికట్టాలని ఆమె కోరారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యుడికి భారంగా మారాయని, ఇలాంటి సమయంలో వినియోగం తగ్గించుకోమనడం ఎంతవరకు సమంజసం అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పొదుపు పాటించడం మంచిదేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి వచ్చిన ఈ సూచన, రాబోయే రోజుల్లో ఇంధన కొరత ఏర్పడే అవకాశం ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. అటు ప్రభుత్వం సబ్సిడీల భారాన్ని తగ్గించుకోవాలని చూస్తుంటే, ఇటు సామాన్యుడు మాత్రం ధరల సెగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు

## ఏప్రిల్ 2తో ముగియనున్న సర్పంచ్ ల పదవీల కాలం

విజయవాడ, మార్చి 20

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో గ్రామ పాలనపై ఆసక్తికర పరిస్థితులు నెలకొంటున్నాయి. గ్రామ పంచాయతీల నిర్వహణ ఎలా ఉండబోతుందన్న దానిపై స్పష్టత కోసం ప్రజలు, స్థానిక నాయకులు ఎదురు చూస్తున్నారు. 2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. అభివృద్ధి కార్యక్రమాల అమలు, మౌలిక వసతుల కల్పన, కేంద్ర?రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం వంటి బాధ్యతలను ఈ ఐదేళ్లలో నిర్వర్తించారు. రహదారులు, తాగునీటి పథకాలు, పారిశుధ్య కార్యక్రమాలు, వీధి దీపాల ఏర్పాటు, చెత్త నిర్వహణ వంటి అంశాల్లో కొంతమేర అభివృద్ధి కనిపించినప్పటికీ, నిధుల కొరత, అధికార పరిమితులు, వివిధ శాఖల మధ్య సమన్వయం లోపం వంటి సమస్యలు కూడా ఎదురయ్యాయని పలువురు సర్పంచ్‌లు చెబుతున్నారు. పదవీకాలం ముగిసే సమయానికి గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రారంభమైన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు. కొత్త ఎన్నికలు జరిగే వరకు పెద్దస్థాయి అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోవచ్చని తెలుస్తోంది. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన తర్వాత పంచాయతీల పరిపాలన కొనసాగించడానికి ప్రభుత్వం తాత్కాలిక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సాధారణంగా ఇటువంటి పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు లేదా మండల స్థాయి అధికారులకు ప్రత్యేక అధికారాలు ఇచ్చి పరిపాలన కొనసాగించే విధానం అమలులో ఉంటుంది. ఈసారి కూడా అలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. కొత్త ఎన్నికలపై స్థానికంగా చర్చలు మొదలయ్యాయి. పలు గ్రామాల్లో ఇప్పటికే కొత్త అభ్యర్థుల పేర్లు వినిపిస్తున్నాయి. యువత, మహిళలు కూడా ఈసారి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లో స్థానిక రాజకీయ సమీకరణాలు, సామాజిక వర్గాల ప్రాధాన్యత, పార్టీ అనుబంధాలు వంటి అంశాలు కూడా రాబోయే ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉంది. తమ పదవీకాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేశామని చాలా మంది సర్పంచ్‌లు చెబుతున్నారు. అయితే నిధుల కొరత వల్ల అనుకున్నంత అభివృద్ధి చేయలేకపోయామని కొందరు పేర్కొంటున్నారు. కేంద్రం నుంచి వచ్చే పంచాయతీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు సమయానికి అందకపోవడం కూడా సమస్యగా మారిందని అంటున్నారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు తమ వ్యక్తిగత నిధులతో కూడా అభివృద్ధి పనులు చేపట్టాల్సి వచ్చిందని చెబుతున్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడే అవకాశముంది. పలు గ్రామాల్లో యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు స్థానిక పాలనలోకి రావాలని ఆసక్తి చూపుతున్నారు. అదే సమయంలో ఇప్పటికే ఉన్న నాయకులు మళ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామాభివృద్ధికి కొత్త దిశ చూపాలని ప్రజలు ఆశిస్తున్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, పారదర్శక పాలన అందించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం వంటి అంశాల్లో కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గోదావరి జిల్లాల్లో క్రూడ్ ఆయిల్ సర్వే

కాకినాడ, మార్చి 20

ఏపీలో క్రూడాయిల్ నిక్షేపాలు ఉన్నట్లు అంచనాలు ఉన్నాయి. అందుకే మిషన్ అన్వేషణ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఏపీలో వెతుకులాట ప్రారంభించింది. నాలుగు జిల్లాల్లో ఈ ఆయిల్ నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ప్రధానంగా సముద్ర తీర జిల్లాల్లో ఈ అన్వేషణ కొనసాగుతోంది. ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ఈ డ్రిల్లింగ్ పనులు కొనసాగుతున్నాయి. పశ్చిమ ఆసియాలో యుద్ధం నేపథ్యంలో.. పెట్రోల్ తో పాటు గ్యాస్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్న సంగతి తెలిసిందే. ఎంతటి పెద్ద దేశమైనా గల్ఫ్ దేశాలపై ఆధారపడి రావాల్సి వస్తోంది. అందులో ఇండియా సైతం బాధిత దేశమే. దీని నుంచి గుణపాఠాలు నేర్చుకున్న కేంద్రం కీలక నిర్ణయానికి వచ్చింది. మనదేశంలో కూడా సహజ వాయు నిక్షేపాలు ఉన్నాయి. కానీ వాటిని వెలికి తీయలేకపోతున్నాం. ఇప్పుడు యుద్ధం తో పాటు ప్రపంచ దేశాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన నిక్షేపాలు.. మనమే వినియోగించుకునేలా ఫోకస్ పెట్టింది కేంద్రం. మిషన్ అన్వేషణ్ పేరుతో క్రూడాయిల్ నిక్షేపాల వేట ప్రారంభించింది. ఏపీలో కూడా ఈ అన్వేషణ కొనసాగుతోంది. ప్రస్తుతం విజయనగరం జిల్లా భోగాపురం నుంచి కాకినాడ జిల్లా పెద్దాపురం వరకు బంగాళాఖాతం తీర ప్రాంతంలో ఈ అన్వేషణ కొనసాగిస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం వరకు కూడా ఈ నిక్షేపాల అన్వేషణ జరుపుతున్నారు. ఓఎన్జిసి తోపాటు ఆల్ఫా జియో సంస్థ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపడుతున్నాయి. శాటిలైట్ ద్వారా సర్వే చేయాల్సిన ప్రాంతాలను గుర్తించారు. ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలోని తీర ప్రాంతాల్లో ఈ సర్వే కొనసాగుతోంది. నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్ రాయవరం, రాంబిల్లి, మునగపాక మండలాల్లోని పంట భూముల్లో 60 అడుగుల లోతుల్లో డ్రిల్లింగ్ చేస్తున్నారు. మట్టి నమూనాలను సేకరిస్తున్నారు. నీటి లభ్యత, సహజవాయునిక్షేపాలకు సంబంధించి అవసరమైన మరికొన్ని పరీక్షలు చేస్తున్నారు. ఈ సర్వే ద్వారా సేకరిస్తున్న మట్టిని, శాంపిల్స్ ను డెహ్రాడూన్ కు పంపిస్తున్నారు. ఈ సర్వేలో ఎక్కడైనా సహజవాయు నిక్షేపాలు గుర్తిస్తే.. సమీపంలో రెండు ఎకరాల భూమిని లీజుకు తీసుకునేందుకు నిర్ణయించారు. మరో నాలుగు ఏళ్ల పాటు ఈ సర్వే కొనసాగనుంది.

## మహేష్‌పై వేటుకు రంగం సిద్ధం



.విజయవాడ, మార్చి 20

తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఇంటికే అన్న పేరుంది. డ్రగ్స్ వివాదంలో చిక్కుకున్న పుట్టా మహేష్ యాదవ్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరి చూస్తుంటే, ఆయన రాజకీయ భవిష్యత్తుపై క్లారిటీ వచ్చేసింది. "పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టే వాళ్లను మోయాలా?" అంటూ బాబు వేసిన ప్రశ్న.. మహేష్‌పై వేటుకు రంగం సిద్ధమైందనేదానికి నిదర్శనంతిరుపతి జిల్లా నేతతో జరిగిన భేటీలో చంద్రబాబు ఆవేశం కట్టలు తెంచుకుంది. సాధారణంగా ఇలాంటి వ్యక్తిగత ఆరోపణలు వచ్చినప్పుడు ఆచి తూచి స్పందించే బాబు, ఈసారి మాత్రం ఏకంగా "పార్టీకి వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చింది? డ్రగ్స్ తీసుకోవడం ఏంటి?" అని నిలదీశారు. పుట్టా మహేష్ వ్యవహారం కేవలం ఒక వ్యక్తి పొరపాటు కాదని, అది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమని అధిష్టానం భావిస్తోంది. పుట్టా సుధాకర్ యాదవ్ వంటి విధేయుడైన నేతకు తనయుడిగా, యనమల రామకృష్ణుడు వంటి దిగ్గజానికి అల్లుడిగా మహేష్‌కు పార్టీలో రెడ్ కార్పెట్ పరిచారు. కానీ, ఆ గౌరవాన్ని కాపాడుకోవడంలో ఆయన విఫలమయ్యారు. కుటుంబ నేపథ్యం చూసి అవకాశం ఇచ్చాం, కానీ దాన్ని దుర్వినియోగం చేశారన్న బాబు మాటలు.. వారసత్వ రాజకీయం ఇకపై షీల్డ్‌లా పనిచేయదని స్పష్టం చేస్తున్నాయి. గతంలో కూడా తప్పు చేసిన వారిని ఉపేక్షించలేదని గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా అదే కఠిన ఫార్ములాను అమలు చేసేందుకు బాబు మొగ్గు చూపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ కల్చర్‌పై యుద్ధం ప్రకటిస్తున్న తరుణంలో, సొంత పార్టీ నేతే ఆ ఆరోపణల్లో ఉండటం బాబుకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది. అందుకే, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా ముందే సర్జరీ చేసేయాలని అధిష్టానం భావిస్తోంది. పార్టీ నుంచి సస్పెండ్ చేయడం లేదా షోకాజ్ నోటీసులతో మొదలుపెట్టి, శాశ్వతంగా పక్కన పెట్టేలా స్కెచ్ సిద్ధమైందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పుట్టా మహేష్ పై తీసుకోబోయే చర్య కేవలం ఆయనకు మాత్రమే పరిమితం కాదు. పార్టీ ముసుగులో విచ్చలవిడిగా ప్రవర్తించే మిగిలిన యువ నేతలకు ఇదొక హెచ్చరిక. పార్టీ క్రమశిక్షణ రేఖ దాటితే కుటుంబంతో సంబంధం లేకుండా బహిష్కరణ తప్పదని ఈ ఘటనతో బాబు నిరూపించబోతున్నారని సమాచారం. మొత్తానికి పుట్టా మహేష్ వ్యవహారం టీడీపీలో ఒక పెద్ద కుదుపుకు దారితీసింది. ఇప్పటికే అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చేసిందని, అధికారికంగా వేటు వేయడమే తరువాయి

## ముఖ్యమంత్రి పర్యటనలో అప్రమత్తంగా ఉండండి.

### ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు పాటు తిరుపతి, తిరుమల పర్యటన ఉండడంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ అప్రమత్తంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారుల ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటించనున్న మార్గాలలో జరుగుతున్న ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి 20,21 తేదీల్లో ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా తిరుపతి, తిరుమల కు రానున్నారని, ముఖ్యమంత్రి పర్యటన మార్గాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్లపైన ఎటువంటి గుంతలు లేకుండా చూడాలని, డివైడర్ల మధ్యలో మొక్కలు కత్తిరించాలని, రోడ్డు పక్కన మట్టి, విరిగిన చెట్ల కొమ్మలు లేకుండా శుభ్రం చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలిపిరి, జూ పార్కు రోడ్ల పక్కన ఎటువంటి దుకాణాలు పెట్టకుండా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, డిసిపీ దేవి కుమారి, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## వెయ్యికాయలకు రూ. 13వేలు నుంచి రూ.14 వేలే

కాకినాడ మార్చి 20

కేరళను తలపించే కొబ్బరి అందాలు కోనసీమకు సొంతం.. ఉద్యాన పంటల్లో రైతులకు కొబ్బరి ఆదాయమే అధికం.. అయితే ఇప్పుడు మిడిల్ ఈస్ట్‌లో జరుగుతోన్న యుద్ధం కోనసీమ కొబ్బరికి కాస్త గడ్డుకాలంగా మారింది.. ప్రతీ రోజూ టన్నుల కొద్దీ కొబ్బరి స్వదేశీ మార్కెట్ కే కాక ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే కోనసీమ కొబ్బరి అమాంతంగా నిలిచిపోయాయి.. యుద్ధం ప్రభావంతో చెన్నై పోర్టుల్లో కొబ్బరి కంటైనర్లు ఎక్కడిక్కడే నిలిచిపోవడంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతులు లేక ధరలు పతనం అయ్యాయం టున్నారు కొబ్బరి రైతులు.. రంజాన్ తో గల్ఫ్ దేశాలకు ఎగుమతులు చేసి లాభాలు సంపాదిద్దామనుకున్న తరుణంలో యుద్ధమేఘాలు కొబ్బరి రైతులపై నీళ్లు చల్లాయంటున్నారు .గతంతో పోలిస్తే గల్ఫ్ దేశాలకు దక్షిణాది రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతులు గణనీయంగా పెరిగాయని కొబ్బరి వ్యాపారులు చెబుతున్నారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతులు పెద్ద ఎత్తున జరుగుతోండగా కోనసీమ ప్రాంతం నుంచి కూడా తగ్గట్టుగానే ఎగుమతులుంటున్నాయంటున్నారు.. ప్రస్తుతం రంజాన్ మాసం కావడంతో గల్ఫ్ దేశాల్లో కొబ్బరికి బాగా డిమాండ్ ఏర్పడింది. గల్ఫ్ దేశాల్లో రంజాన్ సందర్భంగా సాంప్రదాయ వంటకాల్లో కొబ్బరిని ఎక్కువగా వాడుతుంటారని, దీంతోపాటు ఆదేశ సౌందర్య, ఇతరాత్ర తయారీ సామాగ్రిలో కొబ్బరి వినియోగం బాగా పెరిగిందంటున్నారు. ఈ నేపథ్యంలోనే సౌదీ అరేబియా, కువైట్, ఒమన్, దుబాయ్, ఇరాన్, ఖతార్ దేశాలకు కొబ్బరి ఎగుమతులు జరుగుతుండగా రంజాన్ నేపథ్యంలోనే ఆ దేశాలకు కొబ్బరి ఎగుమతులు చేసేందుకు



అంతా సిద్ధం చేశారు. అయితే ఎగుమతి అయిన సరుకు పోర్టుల్లోని కంటెయినర్లలోనే చిక్కుకుపోయిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు..ప్రస్తుతం వెయ్యికాయలకు రూ. 13వేలు నుంచి రూ.14 వేలు ఉంది.. గతేడాది సెప్టెంబర్ నుంచి నవంబర్, డిసెంబర్ నెలల్లో రికార్డు స్థాయిలో రైతులు లాభాలు పొందారు.. వెయ్యికాయకు రూ. 27 వేలు వరకు ధర పలికింది.. కురిడీ కాయ గతంలో రూ. 30 వేలు నుంచి రూ. 35 వేలు వరకు వెళ్లింది..కానీ ఇప్పుడు రూ. 26 వేలు నుంచి రూ. 29 వేలు వరకు నడుస్తోంది.. రంజాన్ మాసంలో విదేశాలకు ఎగుమతులయ్యే సరుకుకు ఆశాజనకంగా లాభాలు ఆర్జించవచ్చని చూసిన రైతులకు, వ్యాపారులకు ఇరాన్ ఇజ్రాయేల్, అమెరికా యుద్ధం బాగా దెబ్బకొంటిందంటున్నారు. ఇక శ్రీరామనవమికి దేశవ్యాప్తంగా కొబ్బరికి డిమాండ్ ఉంటుందనుకున్న రైతులకు ఇది కూడా ఊరట నివ్వని పరిస్థితి కనిపిస్తోంది.. నవమి తొమ్మిది రోజుల పాటు కొబ్బరికి డిమాండ్ ఉండగా అయితే ఉత్పత్తి బాగా పెరిగిపోవడంతో డిమాండ్ తగ్గింది..ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ దేశాలైన గల్ఫ్ ఏడు దేశాల్లో యుద్ధ వాతావరణంతో నిండిపోయింది.. ఇరాన్‌పై ఇజ్రాయేల్, అమెరికా సేనలు విరుచకుపడుతున్నాయి.. మరో పక్క దుబాయ్, కువైట్, సౌదీ అరేబియా, ఒమాన్, బెహ్రాయిన్ దేశాలపై ఇరాన్ డ్రోన్లతో దాడులు చేస్తుంది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ముంబయి, చెన్నై, తూత్తుకూడి పోర్టుల్లోనే కొబ్బరి కాయలతో కంటెయినర్లు నిలిచిపోయాయని అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌కు సంబందించిన కొబ్బరి రైతులు చెబుతున్నారు. యుద్ధం ఎప్పుడు ముగు స్తుందో.. ఆయా దేశాలకు ఎగుమతులు ఎప్పుడు ప్రారంభమవు తాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందంటున్నారు. ఈ నేప థ్యంలో ఆయా ఓడరేవుల్లో ఉన్న సరకును స్థానికంగా తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ధరల పతనంతో తీవ్రంగా నష్టపోతున్నామంటున్నారు.. ఇదిలా ఉంటే యుద్ధ ప్రభావాన్ని చూపుతున్న వ్యాపారులు మరింత తక్కువ ధరలకే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు..

## మదనపల్లి ఫైల్స్ లో పెద్దిరెడ్డి చుట్టూ రాజకీయం

తిరుపతి, మార్చి 20

ఏపీలో మరో కొత్త కేసు తెరపైకి వచ్చింది. మదనపల్లె ఫైల్స్ దహనం కేసులో బుధవారం కీలక పరిణామం జరిగింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ముని తుకారాం, మాధవ రెడ్డిలను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో ముని తుకారాం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ గా వ్యవహరించారు. మాధవరెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధానానుచరుడు. వీరిద్దరూ మదనపల్లె ఫైల్స్ కేసులో జీ3, ఏ4 నిందితులుగా ఉన్నారు. వీరిద్దరూ బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం నిరాకరించింది. ఈ నేపథ్యంలోనే వీరి అరెస్టు జరిగింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ సంబంధమైన కేసులను తెరపైకి తెచ్చింది. ఈ క్రమంలో 2024 జూలై 21న మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటన అప్పట్లో సంచలనంగా మారింది. రెవెన్యూ ఫైల్స్ కాలిపోయాయి. అందుకే ఇది ప్రమాదం కాదని.. ఉద్దేశపూర్వకంగా జరిగిన ఘటన అని అనుమానిస్తూ పలు అభియోగాలు నమోదయ్యాయి. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ ఘటనకు కారణమన్న అనుమానాలు బలపడ్డాయి.. ఈ నేపథ్యంలో ఘటన జరిగిన సమయంలో మదనపల్లి ఆర్డీవో



కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ్, హరిప్రసాద్ లను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆర్డీవోగా గతంలో పనిచేసిన మురళి అనే అధికారిపై కూడా చర్యలు తీసుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అవకతవకలు బయటపడకుండా ఉండేందుకుగాను ఈ ఘాతుకానికి పాల్పడ్డారన్న అనుమానాలు ఉన్నాయి. అందుకే ఏపీ ప్రభుత్వం 2024 ఆగస్టులో మదనపల్లి ఫైల్స్ కేసును సీబీసీఐడీకి అప్పగించింది. అందులో భాగంగా సిఐడి అధికారులు గౌతమ్ తేజ్ తో పాటు పెద్దిరెడ్డి అనుచరుడు మాధవరెడ్డి, మురళిలను అరెస్టు చేశారు. అయితే సాంకేతిక కారణాలతో మాధవరెడ్డికి కోర్టు రిమాండ్ విధించలేదు. దీంతో ఆయన బయటే ఉన్నారు. మరోవైపు ఏ 4 నిందితుడిగా ఉన్న ముని తుకారాం గత ఏడాది జూలైలో అమెరికా వెళ్ళిపోయారు. బుధవారం వీరిద్దరినీ ప్లాజా వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఈ కేసు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాత్ర పై దర్యాప్తు ముమ్మరంగా సాగే ఛాన్స్ కనిపిస్తోంది. పెద్దిరెడ్డి చుట్టూ ఉచ్చు బిగిస్తున్నట్లు అర్థమవుతుంది.

# డిగ్రీలో మరో 39 కోర్సులు

హైదరాబాద్, మార్చి 20
రాష్ట్రంలో వచ్చే ఏడాది నుంచి కొత్తగా మరో 39 కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. డిగ్రీ, పీజీలు చదివే విద్యార్థులకు.. చదువు పూర్తి కాగానే.. ఉద్యోగం చేతికి వచ్చేలా చర్యలు చేపడుతున్నారు. కొత్తగా తీసుకురానున్న జాబ్ ఓరియెంటెడ్ కోర్సులతో హైదరాబాద్‌ను పలు రంగాల్లో మరింత అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. కొత్త విద్యా విధానంతో సుమారు 20 లక్షల ఉద్యోగాలు రానున్నాయని అంచనా వేస్తున్నాయి.ప్రస్తుతం ఏటా లక్షలాది మంది విద్యార్థులు డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి.. ఉద్యోగ వేట కోసం మార్కెట్‌లోకి వస్తున్నారు. అయితే చదివిన చదువుకు తగిన స్కిల్స్ లేకపోవడం వల్ల ఉద్యోగాలు రాక.. ప్రైవేటు కోచింగ్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. కంపెనీలకు కావాల్సిన స్కిల్స్ కొత్తగా కాలేజీల నుంచి బయటికి వచ్చిన విద్యార్థులకు లేకపోవడంతో.. వారిని తీసుకునేందుకు సంస్థలు వెనకడుకు వేస్తున్నాయి. దీంతో అటు విద్యార్థులకు ఉద్యోగాలు లేక.. ఇటు కంపెనీలకు స్కిల్స్ ఉన్న ఉద్యోగులు దొరక్క.. గ్యాప్ ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ గ్యాప్‌ను భర్తీ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కీలక చర్యలు చేపట్టనుందఇందులో భాగంగానే వచ్చే విద్యా సంవత్సరం (2026-2027) నుంచి రాష్ట్రంలోని అండర్ గ్రాడ్యుయేట్ (డిగ్రీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ)ల్లో 39 నూతన కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి స్పష్టం చేశారు. ఈ కొత్త కోర్సులకు సంబంధించిన సిలబస్‌ను జూన్-జులై నాటికి రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. తాజాగా ఈ కొత్త కోర్సులకు సంబంధించి స్టూడెంట్స్, ప్రొఫెసర్లతో మంగళవారం టీశాట్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. ప్రొఫెసర్లు అడిగిన ప్రశ్నలు, సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వ విజన్ 2047లో భాగంగా.. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని రూపుమాపడమే లక్ష్యంగా ఈ కొత్త కోర్సులను రూపొందించినట్లు ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానం ద్వారా రాష్ట్రంలోకి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయమని వెల్లడించారు. ఒక్క మ్యారిటైమ్ రంగంలోనే రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. కొత్తగా ప్రవేశపెట్టనున్న కోర్సుల ద్వారా తెలంగాణలో సుమారు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు వస్తాయని అంచనా వేశారుఇదే కాకుండా ఏరోస్పేస్, డిఫెన్స్, ఫిన్‌టెక్, క్లైమేట్ సైన్స్, లైఫ్ సైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ వంటి రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని టీజీసీహెచ్ఈ ఛైర్మన్ తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ఫార్మా, ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్ హబ్‌గా డెవలప్ చేయడంలో ఈ కొత్త కోర్సులు కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించారు. ఇండస్ట్రీ-అకాడమీ అనుసంధానం కోసం ప్రాధాన్యతను ఇస్తూ.. పలు కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు తప్పనిసరిగా ప్రాక్టికల్స్, ఇంటర్న్‌షిప్‌లు, ఫీల్డ్ వర్క్, ఇండస్ట్రీ ప్రాజెక్ట్‌లను అమలు చేసి.. వాటికి కూడా క్రెడిట్ సిస్టమ్ ఏర్పాటు చేయనున్నట్లు తేల్చి చెప్పారు.గ్రామీణ విద్యార్థుల కోసం ల్యాండ్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్ వంటి స్పెషల్ కోర్సులను కూడా ప్రవేశపెడుతున్నట్లు స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లకు పరిష్కారం కోసం క్లైమేట్ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ కోర్సులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇక టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భాగంగా ఐఐటీ మద్రాస్ సాయంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ట్యూటర్లను ప్రవేశపెడుతున్నట్లు అధికారులు తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఈ ఏఐ ట్యూటర్లు విద్యార్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేస్తాయని పేర్కొన్నారు. డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా ఎప్పుడైనా, ఎక్కడైనా విద్యార్థులు చదువుకునే వెసులుబాటు కలుగుతుందని వివరించారు.

# మలుపులు తిరుగుతున్న ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు




హైదరాబాద్, మార్చి 20(
తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు ప్రస్తుతం ఒక కీలక మలుపు తిరిగింది. ఈ కేసు లోతు-పాతులను వెలికి తీసేందుకు, అంతర్జాతీయ డ్రగ్ మాఫియాతో ఉన్న సంబంధాలను నిగ్గుతేల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో మార్చి 14 శనివారం రాత్రి పెద్ద ఎత్తున డ్రగ్ పార్టీ జరుగుతోందని పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఈగల్ టీం, స్థానిక పోలీసులు అర్ధరాత్రి సమయంలో మెరుపు దాడులు నిర్వహించారు.ఈ దాడుల సమయంలో అక్కడ పది మందికి పైగా వ్యక్తులు ఉన్నారు. పోలీసులను చూడగానే అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రోహిత్ రెడ్డి అనుచరులు, ఢిల్లీకి చెందిన రియల్టర్ నమిత్ శర్మ పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారని, రోహిత్ రెడ్డి ప్రోద్బలంతోనే నమిత్ శర్మ గాలిలోకి కాల్పులు జరిపారని పోలీసులు ఈఎఫ్ఐలో పేర్కొన్నారు.ఈ కేసులో పోలీసులు మొత్తం 11 మందిపై ఔఆఖూ చట్టం, ఆర్మ్స్ యాక్ట్, ఃఔా కింద కేసులు నమోదు చేశారు. పైలట్ రోహిత్ రెడ్డిని ం1గా చేర్చారు. ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, నమిత్ శర్మలపై కూడా కఠిన చర్యలు తీసుకున్నారు. సంఘటనా స్థలంలో ఉన్న వారందరికీ డ్రగ్ పరీక్షలు నిర్వహించగా, రోహిత్ రెడ్డితో పాటు మరికొందరికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు చెప్పారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కూడా ఈ పార్టీలో పాల్గొనడం రాజకీయంగా పెద్ద దుమారం రేపింది. రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలకు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం 9 మంది సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేసింది. చెవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ నేతృత్వంలో పనిచేసే ఈ బృందం ఫ్యూచర్ సిటీ కమిషనర్ జి. సుధీర్ బాబు పర్యవేక్షణలో ఉంటుంది. ఈ పార్టీకి డ్రగ్స్ ఎక్కడి నుండి వచ్చాయి? దుబాయ్ వంటి అంతర్జాతీయ నగరాలతో వీరికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అన్న కోణంలో దర్యాప్తు జరుగుతోంది. పార్టీకి హాజరైన ఇతర రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల జాబితాను సిట్ సిద్ధం చేస్తోంది. లైసెన్స్ ఉన్న తుపాకీతో పోలీసులపైకి కాల్పులు జరపడం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యాన్ని విచారించనున్నారు. మూడు నెలల లోపు పూర్తి నివేదికను సమర్పించాలని ప్రభుత్వం సిట్‌ను ఆదేశించింది.ఈ కేసు కేవలం ఒక క్రైమ్ కేసుగా కాకుండా రాజకీయంగా పెను మార్పులకు కారణమవుతోంది. బీఆర్ఎస్ నేత రోహిత్ రెడ్డి అరెస్ట్ కావడంతో పార్టీ ఇరకాటంలో పడింది. మరోవైపు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పేరు రావడం కూటమి ప్రభుత్వానికి కూడా సవాలుగా మారింది. రెండు పార్టీలు ఇప్పటికే తమ నేతలకు నోటీసులు జారీ చేశాయి. రాష్ట్రంలో డ్రగ్స్ వాడకంపై కఠినంగా ఉంటామని చెప్తున్న ప్రభుత్వానికి, ఈ కేసులో ప్రముఖులు పట్టుబడటం ఒక పరీక్షగా మారింది.
సిట్ విచారణ పారదర్శకంగా జరిగితే మరిన్ని పెద్ద పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది.మొయినాబాద్ ఫామ్‌హౌస్ కేసు తెలంగాణ సమాజంలో డ్రగ్స్ సంస్కృతి ఎంతలా పాతుకుపోయిందో తెలియజేస్తోంది. చట్టసభలకు ప్రాతినిధ్యం వహించిన వారే ఇలాంటి చర్యలకు పాల్పడటం విచారకరం. సిట్ విచారణ ద్వారా డ్రగ్స్ సప్లై చైన్ తెంచగలిగితేనే, ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణపై చేస్తున్న పోరాటానికి అర్థం ఉంటుంది. రాబోయే మూడు నెలలు ఈ కేసులో అత్యంత కీలకం కానున్నాయి.
========================

# అస్సాం కాంగ్రెస్ లో ఏం జరుగుతోంది

గౌహాతి, మార్చి20
అస్సాం రాజకీయాల్లో రోజు రోజుకు సంచలన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఏప్రిల్ 9, 2026న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కేవలం మూడు వారాల ముందు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నాగావ్ లోక్ సభ ఎంపీ ప్రద్యుత్ బోర్డోలోయ్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ప్రద్యుత్ బోర్డోలోయ్ రాజీనామాకు ప్రధాన కారణం లాహోరిగిట్ నియోజకవర్గ అభ్యర్థి ఎంపిక. వివాదాస్పద నేపథ్యం ఉన్న ఎమ్మెల్యే ఆసిఫ్ మహమ్మద్ నాజర్ కు మళ్ళీ టికెట్ ఇవ్వడాన్ని బోర్డోలోయ్ తీవ్రంగా వ్యతిరేకించారు. తనపై గతంలో జరిగిన దాడి వెనుక నాజర్ అనుచరుల హస్తం ఉందని, అటువంటి వారికి పార్టీ పెద్దపీట వేయడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ హైకమాండ్‌కు అల్టిమేటం ఇచ్చినప్పటికీ, నాయకత్వం స్పందించకపోవడంతో ఆయన బయటకు వచ్చారు.అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ తీరుపై బోర్డోలోయ్ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. నేర చరిత్ర ఉన్నవారికి గొగోయ్ మద్దతు ఇస్తున్నారని, పార్టీలో సీనియర్లకు గౌరవం దక్కడం లేదని ఆయన ఆరోపించారు. కేవలం గొగోయ్ మాత్రమే కాకుండా, ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు ఇమ్రాన్ మసూద్ తన ఫిర్యాదులను తప్పుడు సమాచారంగా కొట్టిపారేయడం తనను అవమానించినట్లేనని ఆయన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.
బోర్డోలోయ్ నిష్క్రమణ కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ. రాష్ట్రంలో పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న కీలక నేత ఎన్నికల ముందే ప్రత్యర్థి పార్టీలో చేరడం వల్ల ఓటర్లలో తప్పుడు సంకేతాలు వెళ్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతకుముందే మాజీ పీసీసీ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా కూడా పార్టీ వీడటం చూస్తుంటే, కాంగ్రెస్‌లో సంస్థాగత వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సమక్షంలో బోర్డోలోయ్ బీజేపీ తీర్థం పుచ్చుకోవడంతో, అధికార పార్టీ తన బలాన్ని మరింత పెంచుకుంది. ముఖ్యంగా అప్పర్ అస్సాం, నాగావ్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పట్టు కోల్పోయే అవకాశం ఉంది. మరోవైపు, కాంగ్రెస్ మాత్రం బోర్డోలోయ్ వెళ్ళిపోవడం వల్ల నష్టమేమీ లేదని, ఆయనపై బీజేపీ ఒత్తిడి ఉండి ఉండవచ్చని పైకి చెబుతున్నా, లోలోపల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై మిగిలిన నాయకుల్లో కూడా ఆందోళన మొదలైంది

## కాంగ్రెస్ కు డూ ఆర్ డై

తిరువనంతపురం, మార్చి 20
కేరళ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ఒక అసాధారణ గండం ఎదుర్కొంటోంది. దశాబ్దాలుగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి అధికారం మార్పిడి జరిగే సంప్రదాయానికి గత ఎన్నికల్లో తెరపడింది. ఎల్‌డీఎఫ్ వరుసగా రెండోసారి పీఠాన్ని దక్కించుకోవడంతో, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రాబోయే ఎన్నికలు కేరళ కాంగ్రెస్‌కు కేవలం అధికారం కోసం మాత్రమే కాదు, ఆ పార్టీ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న జీవన్మరణ పోరాటం.కేరళలో గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌ను కోలుకోలేని దెబ్బ తీశాయి. సాధారణంగా అధికారం మారుతుందన్న ధీమాతో ఉన్న కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో లెఫ్ట్ కూటమి వ్యూహాలను అంచనా వేయడంలో విఫలమైంది. పినరయి విజయన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా విపత్తుల సమయంలో వారు చూపిన చొరవ ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. కాంగ్రెస్ నేతల మధ్య అంతర్గత విభేదాలు, బలమైన నాయకత్వం లేకపోవడం ఆ పార్టీని ప్రతిపక్షానికే పరిమితం చేశాయి.రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నుంచి రెండు సార్లు ఎంపీగా గెలిచారు. ఇప్పుడు ప్రియాంకా గాంధీ ఎంపీగా ఉన్నారు. ఆమె కేరళ రాజకీయాల్లో చురుగ్గా జోక్యం చేసుకోవడం వల్ల ఈ ఎన్నికల ఫలితాలు నేరుగా గాంధీ కుటుంబంపై ప్రభావం చూపుతాయి. దక్షిణాదిలో కర్ణాటక, తెలంగాణ తర్వాత కాంగ్రెస్‌కు బలమైన పట్టున్న రాష్ట్రం కేరళ. ఇక్కడ కూడా వరుసగా మూడో సారి ఓడిపోతే, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వ సామర్థ్యంపై , గాంధీ వారసుల విన్నింగ్ కెపాసిటీ పై పెద్ద ఎత్తున ప్రశ్నలు తలెత్తుతాయి.కేరళలో ఇప్పటివరకు ప్రధాన పోటీ కాంగ్రెస్, లెఫ్ట్ కూటముల మధ్యే ఉన్నప్పటికీ, ఈసారి సీన్ మారుతోంది. కాంగ్రెస్ బలహీనపడితే ఆ ఖాళీని భర్తీ చేసేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఇప్పటికే క్రైస్తవ సామాజిక వర్గాలను ఆకర్షించడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌లో చీలిక వస్తే, అది బీజేపీకి వరంగా మారుతుంది. త్రిముఖ పోటీ ఏర్పడితే అది కాంగ్రెస్‌కు మరింత నష్టదాయకంఒకవేళ ఈసారి కూడా కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోతే, కేరళలో ఆ పార్టీ బెంగాల్ లేదా త్రిపుర తరహాలో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. కార్యకర్తల్లో నైతిక స్థైర్యం దెబ్బతినకుండా ఉండాలంటే విజయం తప్పనిసరి. అందుకే ఈసారి అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు హైకమాండ్ ప్రత్యేక దృష్టి సారించింది. లెఫ్ట్ కూటమిని ఎదుర్కోవడానికి మతపరమైన సమీకరణాలను, యువ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంపైనే కాంగ్రెస్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కేరళ ఎన్నికలు దేశ రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారాయి. పినరయి విజయన్ హ్యాట్రిక్ కొడతారా? లేక కాంగ్రెస్ తన పాత వైభవాన్ని చాటుకుంటుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. కాంగ్రెస్‌కు ఇది ఇప్పుడు కాకపోతే ఇంకెప్పటికీ కాదు అనే పరిస్థితి. ఈ పోరులో గెలిస్తేనే రాహుల్ గాంధీ నాయకత్వానికి దేశవ్యాప్తంగా గుర్తింపు వస్తుంది, లేదంటే కేరళ గడ్డపై కాంగ్రెస్ జెండా మరింత పలచబడటం ఖాయం.

# ఒంటరి పోరుకే విజయ్ సిద్ధం

చెన్నై, మార్చి20
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం ఒంటరిగా పోటీచేయాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం 234 అసెంబ్లీ స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు టీవీకే పార్టీ ఎన్నికల ప్రచార నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఆదవ్ అర్జున తెలిపారు. టీవీకే పార్టీ అధినేతకు పలు పార్టీల నుంచి పొత్తు కోసం ఆఫర్లు వచ్చినా, దళపతి వాటిని సున్నితంగా తిరస్కరించారని పేర్కొన్నారు. ఢిల్లీ నేతలకు సలాం కొట్టడం ఇష్టం లేక, సొంత అజెండా ఉండటం ముఖ్యమని భావించినట్లు చెప్పుకొచ్చారు.దేశ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న జరగనున్నాయి. ఇదివరకే ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. మే 4న ఓట్లు లెక్కించి, ఫలితాలు ప్రకటించనుంది. సాధారణంగా గత కొన్ని దశాబ్ధాలుగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, అన్నాడిఎంకె నేతృత్వంలోని కూటములు, నామ్ తమిళర్ పార్టీ ఒంటరిగా పోటీ చేసేవి. అయితే ఈసారి నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ఽఐ పార్టీ రేసులోకి రావడం రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసింది. అందులోనూ ఏ పార్టీతో పొత్తు లేకుండా టీవీకే సొంతంగా పోటీ చేయనుండటం తమిళ ప్రజలతో పాటు దక్షిణాదిని ఆకర్షిస్తోంది. ప్రజల కోసం పనిచేస్తానని, ఇతర పార్టీలతో కలిసి అధికారాన్ని పంచుకునేది లేదని విజయ్ భావిస్తున్నారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ తమిళ సినిమా పరిశ్రమలో స్టార్ హీరో. 33 ఏళ్లుగా హీరోగా నటిస్తున్న విజయ్ రాజకీయాల్లోకి వచ్చేందుకు సినిమాలకు గుడ్ బై చెప్పేశారు. ఆయన చివరి సినిమా జననాయగన్ విడుదులకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. పిల్లల నుంచి వద్ధుల వరకు అన్ని వయసు వారిలో అభిమానులు ఉన్నారు. గతంలో పలువురు ప్రముఖులు సినిమా నుంచి రాజకీయాలకు వచ్చి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు విజయ్ సినీ రంగాన్ని వదిలి రాజకీయాల్లోకి వస్తున్నారు. యువత నుంచి 35 ఏళ్లలోపు యువ ఓటర్ల మద్దతు విజయ్‌కు ఉందని టీవీకే పార్టీ నేతలు చెబుతున్నారు. విజయ్ అధికార పార్టీ డిఎంకెను రాజకీయ శత్రువుగా, భాజపాను సిద్ధాంతపరంగా శత్రువుగా భావించి విమర్శలు గుప్పించారు. అన్ని వేదికలపై డిఎంకెను తీవ్రంగా విమర్శించారు. ఈ ఎన్నికల్లో అన్నాడిఎంకె నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్( లో బీజేపీ భాగస్వామిగా ఉన్నందున, విజయ్‌ను తమ వైపు లాగితే, డిఎంకెను దెబ్బకొట్టొచ్చని భావించారని ప్రచారం జరిగింది. ఎన్డీయేలో చేరాలని విజయ్ తో బీజేపీ నేతలు చర్చించారని టీవీకే నేత ఆదవ్ అర్జున పేర్కొన్నారు. ఓ పెద్ద పదవి సైతం ఆఫర్ చేసినా విజయ్ రిజెక్ట్ చేశారన సంచలన విషయాలు వెల్లడించారు. కానీ విజయ్‌తో ఎలాంటి చర్చలు జరపలేదని బీజేపీ సహా ఎన్డీయే నేతలు స్పందిస్తున్నారు.చెన్నై కొలత్తూర్‌లో జరిగిన టీవీకే కార్యక్రమంలో ఆదవ్ అర్జున మాట్లాడుతూ.. ‘ తమిళ ప్రజలకు ఈ రోజు ఒక విషయం చెప్పాలి. ముస్లిం సోదరులు, క్రైస్తవ సోదరులు ఉపవాసం చేస్తున్న ఈ సమయంలో తమిళ ప్రజలకు ఈ విషయం స్పష్టం చేస్తున్నాం. తమిళనాడులోని 234 స్థానాల్లో ఒంటరిగానే పోటీ చేస్తున్నాం. ముస్లిం, క్రైస్తవులకు అండగా ఉంటాం. అన్ని వర్గాల వారి ఆకాంక్షలు నెరవేర్చుతాం. విజయ్‌ని తమ కూటమిలో చేర్చుకోవాలని పలు పార్టీలు ప్రయత్నించాయని, పదవులు ఆఫర్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. జననాయగన్ విడుదలకు అడ్డంకులు రావడానికి కారణం ఇదేనంటూ పిడుగు లాంటి వార్త చెప్పారు.
============================

# ఇరాన్‌తో ఉత్తరకొరియా....

ఇరాన్, అమెరికా?ఇజ్రాయెల్ యుద్ధం మొదలై 18 రోజులైంది. ఇంతకాలం కొనసాగుతుందని ఎవరూ ఊహించలేదు. ఇంతలా ప్రతిఘటిస్తామని ఇరాన్, ఇంతకాలం యుద్ధం చేయాల్సి వస్తుందని అమెరికా కూడా అంచనా వేయలేదు. కానీ ఇరాన్ అమెరికాను భయపెడుతోంది. వ్యూహాత్మకంగా అమెరికాను దెబ్బతీస్తోంది. అమెరికాపై ఒత్తిడి తెస్తోంది. ఈ తరుణంలో హార్ముజ్ జలసంధి వద్ద నౌకలు నిలిచిపోయాయి. ఇలాంటి తరుణంలో యురోపియన్ యూనియన్ దేశాలకు చమురు సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో అమెరికా యుద్ధంతో తమతో కలిసి రావాలని నాటో దేశాలను కోరింది. అయినా ఎవరూ ముందుకు రావడం లేదు.ఈ వార్‌లోకి ఉత్తర కొరియా ఎంటర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే యుద్ధం లక్ష్యం ఏమిటో ఎన్నాళ్లు కొనసాగుతుందో అమెరికా అంచనా వేయలేకపోతోంది. ఈ తరుణంలో ఉత్తర కొరియా రంగంలోకి దిగితే అమెరికాకు ఇబ్బందలు తప్పవు. ఎందుకంటే ఉత్తర కొరియా అణ్వాయుధ దేశం. దక్షిణ కొరియా అమెరికా మిత్ర దేశం దీనికి ఉత్తర కొరియాతో ఇబ్బందులు ఉన్నా అమెరికా ఆ దేశంపై దాడి చేయకపోవడానికి కారణం అణ్వాయుధమేయుద్ధం జరుగుతున్న వేళ ఇరాన్ ‘డ్యాన్సింగ్ మిస్సైల్’ ప్రయోగం (10 వేల కి.మీ. రేంజ్, అర్బిటల్ ట్రాజెక్టరీ)తో కొత్త ఆయుధాలు ప్రదర్శించి అమెరికా ఆధిక్యతను సవాల్ చేస్తోంది. ట్రంప్ అనుకోని ఈ దీర్ఘయుద్ధం ఖర్గ్ ఐలాండ్ దాడులు (అమెరికా చమురు మౌలిక సదుపాయాలపై)తో మరింత తీవ్రమైంది.మరోవైపు ఇరాన్ సౌదీ అరేబియాలోని అమెరికా ఎయిర్ బేస్‌లో 5 ట్యాంకర్ షిప్‌లు ధ్వంసం చేసి యుద్ధ విమానాల ఇంధన సరఫరా (గాల్లో నింపుదల) ఆపేశారు. ఈ ఆకస్మిక దాడి అమెరికా ఆపరేషన్ ‘ఎపిక్ ఫ్యూరీ’ను ఆపేసి, విమానాలు లక్ష్యాలకు చేరుకోలేకపోయాయి. ఐఆర్‌జీసీ 5 వేల బాంబుల దాడులకు ప్రతిఘటనగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, మోజ్తాబా ఖమేనీపై బెదిరింకపత్రాలు జారీ చేసింది.ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వీడియో ఒకటి తాజాగా వైరల్ అవుతోంది. అందుతో నెతన్యాహు కుడి చేరితికి ఆరు వేళ్లు ఉన్నట్లు గుర్తించారు. దానిని వైరల్ చేస్తున్నారు. ఇది పూర్తిగా ఏఐ వీడియో అని పేర్కొంటున్నారు. ఇరాన్ దాడిలో నెతన్యాహు మరణించాడని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. బతికే ఉన్నాడని ఇజ్రాయెల్ తెలిపింది. తాజాగా మరో రెండు



వీడియోలను విడుదల చేసింది. మరోవైపు అమెరికా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీని చంపుతామంటోంది. నెతన్యాహును చంపుతామని ఐఆర్‌జీసీ ప్రకటించింది.ట్రంప్ తాజాగా ‘ఇరాన్‌ను చితక్కొట్టాము’ అని ప్రకటించి నాటో సహాయం కోరాడు, కానీ ఎవరూ స్పందించలేదు ? కొందరు ‘రామని’ చెప్పారు. అమెరికా ట్రిలియన్ డాలర్ సైనిక బడ్జెట్‌కు ఉన్నప్పటికీ, 100 డ్రోన్ దాడికి 16 కోట్లక్షాలర్ల ఖర్చు అమెరికాపైఊ ఆర్థిక ఒత్తిడి సష్టిస్తోంది. ఈ ఒంటరితనం అమెరికా వ్యూహాన్ని మార్చేస్తోంది.ఉత్తర కొరియా మద్దతుతో ఇరాన్ ఐఆర్‌జీసీ యుద్ధం దీర్ఘకాలం సాగేలా చూస్తున్నాయి. రష్యా, చైనా సహకారం (డ్రోన్‌లు, ఇంటెల్) పెరిగితే మహాయుద్ధంగా మారవచ్చు. రెండు?మూడు రోజుల్లో నాటో స్పందనలు కీలకం ? ట్రంప్ ?ఖ?టర్న్ (యుద్ధ ముగింపు సూచనలు) శాంతి చర్చలకు దారి తీయవచ్చు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ అంటూ సెటైర్లు

హైదరాబాద్, మార్చి 20)
సాధారణంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ‘వర్క్ ఫ్రమ్ హోమ్’ ఆప్షన్ ఉంటుందని మనందరికీ తెలుసు. కానీ ఒక రాష్ట్రానికి ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉంటూ సభ గడప తొక్కకుండానే “అటెండెన్స్ అక్కర్లేని అసాధారణ ఉద్యోగి” గా కొత్త రికార్డు సృష్టించారు మన గులాబీ బాస్. ‘రాజ్యం పోయినా రాచరికం పోలేదు’ అన్న సామెతను నిజం చేస్తూ గజ్వేల్ ఫామ్ హౌస్ నుంచే ప్రజాస్వామ్యాన్ని శాసిస్తున్న తీరుపై ఇప్పుడు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు.సామాన్యుడు ఒక్క రోజు ఆఫీస్ మానేస్తే జీతంలో కోత పడుతుంది. కానీ మన ప్రతిపక్ష నేత గారికి మాత్రం ఇప్పటి వరకు అక్షరాలా రూ. 1.06 కోట్ల జీతభత్యాలు ప్రభుత్వం చెల్లించింది. సభకు వచ్చి ప్రజా సమస్యలపై గళం ఎత్తాల్సిన బాధ్యతను పక్కన పెట్టి, కేవలం అకౌంట్‌లో పడే మెసేజ్‌లకే పరిమితమైన ఈ ‘రాజకీయం’ చూసి సామాన్యులు నోరెళ్లబెడుతున్నారు. “కోటి రూపాయల జీతం తీసుకుంటూ కోలుకోలేని నిద్రలో ఉండటం” అంటే ఇదేనేమోనని చర్చించుకుంటున్నారు.

# టీ కాంగ్రెస్‌లో బీసీ వర్సెస్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 20, (
తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి మాస్ లీడర్ అని ఆయనకు పీసీసీ ఇస్తే వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు సాధిస్తామంటూ మాస్ ఎలివేషన్స్ ఇచ్చారు. ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న వేళ ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టాల్సిన అధికార పార్టీలో, ఉన్నట్టుండి పీసీసీ మార్పు అంశం చర్చకు రావడం ఆసక్తిగా మారింది. దాంతో ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ పరిస్థితి ఏంటి? అంటూ బీసీ నేతలు కోమటిరెడ్డి వ్యాఖ్యలపై మండిపడుతున్నారు.మంత్రి కోమటిరెడ్డి కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో రెడ్డి వర్సెస్ బీసీ అనే వివాదానికి తెరలేపినట్లైంది. ప్రస్తుతం బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీగా కొనసాగుతున్న తరుణంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జగ్గారెడ్డిని పీసీసీ చేయాలని అలా చేస్తే వంద సీట్లు సాధిస్తామని చిట్ చాట్ లో చెప్పడాన్ని బీసీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఖనిజావృద్ధి సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నేత ఈరవత్రి అనిల్ స్పందిస్తూ సొంత పార్టీపై కోమటిరెడ్డి వ్యాఖ్యలు దురదృష్టకరం అన్నారు. మంత్రి వ్యాఖ్యలు బీసీ నాయకత్వాన్ని కించపర్చడమేనని బీసీల పట్ల ఎందుకంత వివక్ష అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ నిన్ను మంత్రిని చేస్తే కీలకమైన హోదాలో ఉండి ఇలాంటి పిచ్చి పిచ్చి స్టేట్‌మెంట్లు ఇస్తూ పార్టీ పరువు తీస్తున్నారని సొంత పార్టీ మద్దతుదారులే సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో రేవంత్ రెడ్డిపైనే తీవ్ర ఆరోపణలు చేసిన కోమటిరెడ్డి ఇప్పుడు ఆయన కేబినెట్ లోనే ఉంటూ బీసీలను అవమానించేలా మాట్లాడుతున్నారని మండిపడుతున్నారుతాజా పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే పార్టీ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. సీఎల్పీ సమావేశంలో దిశానిర్దేశం చేస్తూ అనవసర వివాదాల జోలికి వెళ్లవద్దని, పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు. అయినా మంత్రి కోమటిరెడ్డి మాత్రం జగ్గారెడ్డి విషయంలో చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే చిచ్చురాజేసినట్లైంది.తన వ్యాఖ్యలు పార్టీలో వివాదానికి దారి తీస్తుండటంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. మహేశ్ కుమార్ గౌడ్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. మహేశ్ కుమార్ గౌడ్ సారథ్యంలోనే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని చెప్పారు. రంజాన్ వేడుకలకు జగ్గారెడ్డి ఏర్పాట్లు బాగున్నాయి.

## గ్రేటర్ లో కోర్ అర్బన్ యాక్ట్

హైదరాబాద్, మార్చి20
తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మహా నగరాభివృద్ధి కోసం దశాబ్దాల కాలం నాటి పాత చట్టాలను పక్కన పెట్టి, అత్యంత శక్తివంతమైన కోర్ అర్బన్ రీఫార్మ్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ చట్టాన్ని తీసుకువస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో రాబోయే ఈ కొత్త చట్టం, నగర పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ప్రధానంగా అక్రమ కట్టడాల నియంత్రణ, చెరువుల సంరక్షణ , విపత్తు నిర్వహణను ఒకే గొడుగు కిందికి తీసుకురావడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కొత్త చట్టం ద్వారా హైడ్రా కు తిరుగులేని చట్టబద్ధమైన అధికారాలు లభించనున్నాయి. ఇప్పటివరకు అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రా అధికారులు ఇతర మునిసిపల్ విభాగాలపై లేదా రెవెన్యూ అధికారుల నోటీసులపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ కోర్ చట్టం అమలులోకి వస్తే, హైడ్రా నేరుగా అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసే అధికారంతో పాటు, తక్షణమే కూల్చివేతలు చేపట్టే విచక్షణాధికారాలను కూడా పొందుతుంది. దీనివల్ల కాలయాపన తగ్గి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుంది.నగర పరిధిలోని ప్రభుత్వ భూములు, ఎఫ్‌టీఎల్ పరిధులు , బఫర్ జోన్ల ఆక్రమణలను అడ్డుకోవడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది. నోటీసులు ఇచ్చే ప్రక్రియను డిజిటలైజ్ చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా, నిబంధనలు ఉల్లంఘించే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కఠిన నిబంధనలను ఇందులో పొందుపరిచారు. ఇది క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టడానికి దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.కోర్ చట్టం కేవలం అక్రమ కట్టడాల కూల్చివేతకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఒక ప్రణాళికాబద్ధమైన ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు పునాదిగా నిలవనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నాటి పాత చట్టాల వల్ల ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కులను అధిగమిస్తూ, నూతన తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ఈ చట్టాన్ని రూపొందిస్తున్నారు. అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, అధికారికంగా అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

## కోదండరాం, అమీర్ అలీ ఖాన్లకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్ మార్చి 20,
గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీ ఖాన్ లకు సుప్రీం కోర్టులో చుక్కెదురయింది.
తెలంగాణ హైకోర్టు తమపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసి శాసనమండలి సమావేశాల్లో పాల్గొనేలా తమకు అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టులో ఇద్దరూ పిటిషన్ దాఖలు చేసారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రస్తుత దశలో తాము మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని, మీరు ముందు హైకోర్టుకు ఎందుకు వెళ్లలేదని, హైకోర్టులో పిటిషన్ వేసి వాళ్లు కొట్టివేస్తే ఇక్కడికి రండి అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దీంతో కనీసం మరొక వాయిదా వేయాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోరగా, ఏప్రిల్ 22వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా వసంత నవరాత్రులు:
### కనకాంబరాలు, గులాబీలతో జగన్మాతకు ప్రత్యేక పుష్పార్చన

విజయవాడ, మార్చి 20,



ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర వసంత నవరాత్రు ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం పూజా మండపంలో జగన్మాతకు విశేష పుష్పార్చన నిర్వహించారు.నేత్రపర్వంగా పుష్పార్చన:శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారిని కనకాంబరములు మరియు గులాబీ పూలతో అత్యంత సుందరంగా అలంకరించి అర్చించారు. రంగురంగుల పుష్పాల సుగంధాల మధ్య జరిగిన ఈ పుష్పార్చన సేవను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తన్మయత్వం చెందారు.ఈ విశేష పూజా కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఎవా దంపతులు అమ్మవారికి పుష్పాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.పాలనాపరమైన బాధ్యతలు:ఇదే రోజున డా. జి. లక్ష్మీశ విజయవాడ నగర పాలక సంస్థ (ఎ.ఓ.అ) ప్రత్యేక అధికారిగా కూడా బాధ్యతలు స్వీకరించారు. ఒక పక్క నూతన బాధ్యతలు చేపట్టడం, మరోపక్క అమ్మవారి సేవలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ వివాదంలో మహిళపై దాడి

చంద్రగిరి మార్చి20
చంద్రగిరి (మం) కొటాల గ్రామంలో భూ వివాదం ఘర్షణకు దారి తీసింది. విశ్వేశ్వరి అనే మహిళపై నాగరాజ నాయుడు దాడి చేసాడు. సర్వే నెంబర్ 445/1లోని 38 సెంట్ల స్థలంపై గొడవ చెలరేగింది. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా బేఖాతరు చేస్తూ నాగరాజ నాయుడు దౌర్జన్యం చేస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. పోలీసుల సమక్షంలోనే బాధితురాలిని నాగరాజు నాయుడు విచక్షణా రహితంగా చితక్కొట్టాడు. తన భూమిని కబ్జా చేస్తున్నాడని బాధితురాలు విశ్వేశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించింది.

## భూ వివాదంలో మహిళపై దాడి

చంద్రగిరి మార్చి20
చంద్రగిరి (మం) కొటాల గ్రామంలో భూ వివాదం ఘర్షణకు దారి తీసింది. విశ్వేశ్వరి అనే మహిళపై నాగరాజ నాయుడు దాడి చేసాడు. సర్వే నెంబర్ 445/1లోని 38 సెంట్ల స్థలంపై గొడవ చెలరేగింది. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా బేఖాతరు చేస్తూ నాగరాజ నాయుడు దౌర్జన్యం చేస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. పోలీసుల సమక్షంలోనే బాధితురాలిని నాగరాజు నాయుడు విచక్షణా రహితంగా చితక్కొట్టాడు. తన భూమిని కబ్జా చేస్తున్నాడని బాధితురాలు విశ్వేశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించింది.

## 16వస్త్రనగరి ఉక్కిరిబిక్కిరి..
# సిరిసిల్ల పరిశ్రమపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం

రాజన్న సిరిసిల్ల, : మార్చి20
రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యంతో ఇప్పటికే ఆగమైన సిరిసిల్ల వస్త్రపరిశ్రమ, పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో మరింత ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. వార్ ఎఫెక్ట్‌తో క్రూడాయిల్ ధరలు పెరగడంతో వస్త్ర పరిశ్రమలో ఉపయోగించే యార్న్, రసాయనాల ధరలు అమాంతం పెరుగడంతో సిరిసిల్లలోని పాలిస్టర్, కాటన్ పరిశ్రమ సందిగ్ధంలో పడింది. ఇప్పటికే ప్రభుత్వ అరకొర ఆర్డర్లతో ముక్కుతూ.. మూలుగుతూ నడుస్తుండగా, తాజా పరిస్థితులతో మరింత ఆందోళనకరంగా మారింది. గుజరాత్ రాష్ట్రం సిల్వాస నుంచి పాలిస్టర్ యార్న్ దిగుమతి, కాటన్ యార్న్ ఆంధ్రా, తమిళనాడు నుంచి రావాల్సి ఉంటుంది. క్రూడాయిల్, ఇంధన ధరలు పెరగడంతో రవాణాపై ప్రభావంపడి యార్న్ రేట్లు పెరిగాయి. 20 రోజులుగా పెట్టుబడితో పాటు గిట్టుబాటు ధర రాని పరిస్థితులు కనబడటంతో యజమానులు, ఆసాములు, కార్మికులు ఆందోళన చెందుతున్నారు.ఇటు ప్రభుత్వ ఆర్డర్లను టెండర్ల ద్వారా గుజరాత్ కంపెనీలకు సర్కార్ కట్టబెట్టడంతో కార్మికులకు చేతినిండా పనిలేకుండాపోయింది. ఇచ్చిన ఆర్డర్లకు ప్రభుత్వం ధరలు తగ్గించడంతో గిట్టుబాట ధర రాక వస్త్రోత్పత్తికి విఘాతం కలుగుతున్నది. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆనాటి కేసీఆర్ సర్కార్ వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్లు, బతుకమ్మ చీరలు ఇచ్చి ఆదుకున్నది. ప్రస్తుతం యుద్ధ ప్రభావంతో భారీగా పెరిగిన యార్న్ ధరలతో వస్త్రోత్పత్తి ముందుకు సాగడం గగనంగా మారింది. ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడేసి ఆదుకోవాలి, లేదంటే వస్త్ర పరిశ్రమలోని 6 వేల మంది కార్మికులు పనిలేకుండా రోడ్డు మీద పడే దుస్థితి వస్తుంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆగమాగం: యార్న్ రేట్లు పెరగడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆగమైపోయింది. గత నెలలో వచ్చిన యార్న్ ఇప్పటికే వినియోగించుకోవడంతో తదుపరి యార్న్ కోసం ఆందోళన చెందుతున్నారు. పాలిస్టర్ యార్న్ కిలోకు రూ.107 ఉండగా అదనంగా మరో రూ.33 పెరిగి, రూ.140కి చేరింది. కాటన్ యార్న్ పాత రేటు కిలో రూ.152 ఉండగా రూ.16 పెరిగి రూ.168 చేరింది. అద్దకం పరిశ్రమలో వినియోగించే రసాయనాల ధరలు 30 శాతం పెరగడంతో అదనంగా మీటరు వస్త్రం తయారీకి రూ.5 నుంచి రూ.6 భారం పడుతున్నంది.



ఇదిలా ఉంటే.. ప్రభుత్వం మాత్రం అందించిన ఆర్డర్లకు ధర తగ్గించడం గమనార్హం. దీంతో వస్త్ర పరిశ్రమ యజమానులు, అసాములు, కార్మికులు అందోళన చెందుతున్నారు. అంతంత మాత్రంగా నడుస్తున్న పరిశ్రమలు యార్న్ రేటుతో మూతపడే పరిస్థితి నెలకొంది. దీంతోపాటు 20 రోజులగా వస్త్రోత్పత్తి నిల్వలు పేరుకుపోయాయి.సర్కార్‌పైనే భారం..: యుద్ధ ప్రభావం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై తీవ్రంగా పడింది. సిరిసిల్ల పరిశ్రమకు దక్కాల్సిన ప్రభుత్వ అర్డర్లను ఇటీవలే టెండర్ల ద్వారా గుజరాత్‌కు చెందిన కంపెనీలకు అప్పజెప్పారు. దీంతో సిరిసిల్లకు దక్కాల్సిన రూ.60 కోట్ల ప్రభుత్వ ఆర్డర్లు దూరమయ్యాయి. ఇటు యుద్ధ ప్రభావంతో నూలు ధరలు పెరిగి.. పెట్టుబడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో వస్త్రోత్పత్తి భారమైంది. దీంతో కాటన్, పాలిస్టర్‌లోని 6 వేల మంది కార్మికులు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. యార్న్ రేటు పెరగడంతో కాటన్, పాలిస్టర్ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పెట్టుబడితో పాటు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు నష్టాల్లో ఉండడంతో పరిశ్రమ నిర్వహణ కార్మికులకు ఉపాధిలేక ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉండాలని కార్మికులు వేడుకుంటున్నారు.రోజూ 18 లక్షల మీటర్ల వస్త్రోత్పత్తి: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ప్రతిరోజూ 18 లక్షల మీటర్ల వస్త్రోత్పత్తి జరుగుతున్నది. పాలిస్టర్ పరిశ్రమలో 15 లక్షల మీటర్లు, కాటన్ పరిశ్రమలో 3 లక్షల మీటర్లు వస్త్రోత్పత్తి జరుగుతున్నంది. 18 వేల మరమగ్గాలపై పాలిస్టర్ వస్త్రోత్పత్తి జరగగా.. 4 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. 5 వేల మరమగ్గాలపై కాటన్ వస్త్రోత్పత్తి జరుగుతున్నది. రెండు పరిశ్రమల్లో 200 మంది యజమానులు, 1600 మంది అసాములు, 6 వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. 20 రోజులుగా 3.60 కోట్ల మీటర్ల వస్త్రోత్పత్తి జరిగి వీటి నిల్వలు పేరుకుపోయాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం పరిశ్రమను ఆదుకోవాల్సి ఉండగా పట్టించుకోకపోవడమే ఇందుకు కారణం.

ఇది ఇలాగే కొనసాగితే పాలిస్టర్, కాటన్ పరిశ్రమలు మూతపడి కార్మికులు రోడ్డునపడే పరిస్థితి వస్తది.క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం సహకరించాలి: క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం పరిశ్రమకు సహకరించాలి. గత బీఆర్ఎస్ సర్కార్ కరోనా లాంటి విపత్కర పరిస్థితిలోనూ బతుకమ్మ చీరెలు, తదితర ఆర్డర్లు ఇచ్చి సంక్షోభంలేకుండా చూసింది. యుద్ధ ప్రభావంతో యార్న్ రేట్లు పెరిగి.. కాటన్, పాలిస్టర్ పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. పెట్టుబడితోపాటు గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంది. మీటరు వస్త్రానికి అదనంగా రూ.5 నుంచి రూ.6 భారం పడటంతో వస్త్రోత్పత్తి నిర్వహణ కష్టంగా మారింది. 20 రోజులుగా యార్న్ ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ?ల ప్రభుత్వమే సహకరించి మాంద్యాన్ని నివారించాలి. వస్త్ర పరిశ్రమకు అండగా నిలవాలి.

## ఎల్లంపల్లిలో ఏనుగుల హల్ చల్

తిరుపతి మార్చి20
చంద్రగిరి మండలం ఎల్లంపల్లెలో ఏనుగుల మంద కలకలం రేపుతోంది. గత వారం రోజులుగా గ్రామంలోనే గజరాజులు తిష్ట వేసాయి. రాత్రి వేళల్లో పంట పొలాలపై విరుచుకుపడుతున్నారు. ఏనుగుల దాడిలో పంటలు దెబ్బతిన్నాయి. ఏనుగుల నుంచి తప్పించుకునే క్రమంలో పశువుల కాపరి ముత్తు రామయ్యకు గాయాలు అయ్యాయి. గజరాజుల సంచారంతో ఎల్లంపల్లె గ్రామస్తులు భయాందోళనలో వున్నారు. ఏనుగులను అడవిలోకి మళ్లించేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారుల హెచ్చరించారు.

## 21వార్షిక బడ్జెట్

### నల్ల పోచమ్మకు ప్రత్యేక పూజలు జరిపి ఉప ముఖ్యమంత్రి

హైదరాబాద్ మార్చి20
రాష్ట్ర శాసనసభలో 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతన్న సందర్భంగా ప్రజాభవన్ లో నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను అమ్మవారి ముందుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించారు. అనుకున్నమేర రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూరి సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత ఎక్కువగా చేరాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం అంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ టెండర్లలలో గోల్ మాల్


### టెండర్లను ఎక్సెస్ లో ఇస్తున్నారు: హరీష్ రావు

హైదరాబాద్ : మార్చి20
బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు మంజూరు చేయడం లేదు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు, బీజేపీ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కూడా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ప్రతీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ టెండర్ ఎక్సెస్లో ఇస్తున్నారు. 9 స్కూల్ నిర్మాణ కాంట్రాక్టులు కెఎల్ఎస్ఆర్ కంపెనీకి ఇచ్చారు. అత్యధికంగా కొండా సురేఖ నియోజకవర్గంలో 4 99, దామోదర రాజనర్సింహ నియోజకవర్గంలో 4.99 శాతం ఎక్సెస్కు టెండర్లు కట్టబెట్టారని అయన అన్నారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు నియజకవర్గాలలో 4.95% ఎక్సెస్లో టెండర్ కట్టబెట్టారు. జూపల్లి కృష్ణారావు నియోజకవర్గంలో 4.77, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గంలో 4 87, స్పీకర్ గడ్డం ప్రసాద్ నియోజకవర్గంలో 4.89, శ్రీధర్ బాబు నియోజకవర్గంలో 4.89 శాతం ఎక్సెస్కు టెండర్లు కట్టబెట్టారు.

# నిరుద్యోగ భృతి ఏమైంది?

## రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ?
## గన్ పార్క్ దగ్గర బీఆర్ఎస్ అందోళన

హైదరాబాద్ మార్చి20
గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ప్లకార్డులతో నిరసన చేపట్టారు. గన్ పార్క్ వద్ద కాంగ్రెస్ "బాకీ కార్డులు" ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా తెలంగాణను ఆగం చేశారని ఆరోపిస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. దివ్యాంగులకు బాకీ పడ్డ రూ.54,000 ఎక్కడ అని నిలదీశారు. నిరుద్యోగులకు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగ భృతి ఏమైంది? అంటూ ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లకు ఇస్తామని చెప్పిన రూ.24,000లో, సంవత్సరానికి రూ.12,000 చొప్పున రెండు సంవత్సరాలుగా బాకీ ఉందని విమర్శించారు. వృద్ధులకు ఇవ్వాల్సిన నెలకు రూ.4,000 చొప్పున మొత్తం రూ.54,000 బాకీ ఎక్కడ అని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం ఏమైందని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనను దోచుకుంటూ, రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.



## వాటర్ ట్యాంక్ ఎక్కిన యువతి

# కాపాడిన మహిళా ఎస్సై

కామారెడ్డి జిల్లా బూర్గులో ఇంటర్ విద్యార్థిని ఫోన్ ఎక్కువగా చూస్తుందని తల్లిదండ్రులు మందలించారు. దీంతో ఆత్మహత్య చేసుకుంటానని వాటర్ ట్యాంక్ ఎక్కింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా ఆమె కిందికి దిగలేదు. సమాచారం అందుకున్న మహిళా సబ్ కలెక్టర్ కిరణ్మయి అక్కడికి చేరుకుని, బాలికతో మాట్లాడుతూ ఆమెతో పాటు ట్యాంక్ పైకి ఎక్కారు. తల్లిదండ్రులు ఏమీ అనకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చి, ఆమెను సురక్షితంగా కిందికి తీసుకొచ్చారు.

## ఆ గ్రామంలో డీజే, ప్రీ వెడ్డింగ్ షూట్ నిషేధం

అసిఫాబాద్ మార్చి20

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో డీజే, ప్రీ వెడ్డింగ్ షూట్ నిషేధించారు. పెళ్లిళ్లు, పేరంటాలకు డీజేలు నిషేధమని, హల్దీ వేడుక, ప్రీ వెడ్డింగ్ షూట్ వేడుకలను నిషేధిస్తున్నట్లు రెబ్బన మండలం ఖైరిగూడ గ్రామస్తులు ప్రతిజ్ఞ చేసారు. శ్రీరామనవమి అనంతరం గ్రామంలో మద్యపానం, గుడుంబా నిషేధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు. నిబంధనలు అతిక్రమించిన వారికి రూ.50,000 జరిమానా విధించబడుతుందని గ్రామస్తులు తీర్మానించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం?

### ఆటోను ఢీకొట్టిన కారు, ఒకరు మృతి

మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం పురుషోత్తమాయిగూడెం శివారులో ఈరోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.మా నిజం న్యూస్ తెలుసుకున్న వివరాల ప్రకారం, కురవి వైపు వెళ్తున్న ఆటోలో పిట్టల శ్రీనివాస్, పద్మ, గాలి అరుణ, కీరి, శేఖర్, రామసాని వెంకన్నతో పాటు డ్రైవర్ రవీందర్ ప్రయాణిస్తున్నారు. ఈ సమయంలో ఎదురుగా వచ్చిన కారు అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న వారంతా గాయపడగా, రామసాని వెంకన్న తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ రామసాని వెంకన్న (55) మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మిగతా గాయపడిన వారికి చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ప్రమాదానికి అధిక వేగమే కారణమై ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 6 గ్యారంటీల అమలు మోసాన్ని అసెంబ్లీలో ఎండగడతాం- కేటీఆర్

## బాకీ కార్డులతో కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టిన బి.ఆర్.ఎస్

### ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యంపై గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్ మార్చి20 గన్ పార్క్ వద్ద భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యంపై ప్లకార్డులతో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన “బాకీ కార్డులు” ప్రదర్శిస్తూ ప్రజలను మోసం చేసిన విధానాన్ని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఎండగట్టారు.మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ నిరసనలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా తెలంగాణను ఆగం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. దివ్యాంగులకు బాకీ పడ్డ రూ.54,000 ఎక్కడ అని నిలదీశారు. నిరుద్యోగులకు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగ భృతి ఏమైంది? అంటూ ప్రశ్నించారు.ఆటో డ్రైవర్లకు ఇస్తామని చెప్పిన రూ.24,000లో, సంవత్సరానికి రూ.12,000 చొప్పున రెండు సంవత్సరాలుగా బాకీ ఉందని విమర్శించారు. వృద్ధులకు ఇవ్వాల్సిన నెలకు రూ.4,000 చొప్పున మొత్తం రూ.54,000 బాకీ ఎక్కడ అని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం ఏమైందని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనను దోచుకుంటూ రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



గుప్పించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, “మేము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ‘అభయహస్తం’ మేనిఫెస్టోతో ప్రజలను నమ్మబలికి ఓట్లు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇవాళ మూడో బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పటికీ ఆ హామీలకు చట్టబద్ధత కల్పించకుండా, నిధులు కేటాయించకుండా ప్రజలను వంచిస్తోంది. ఈ మోసాన్ని నిలదీయడానికే అమరవీరుల స్తూపం సాక్షిగా ఈ నిరసన చేపట్టాం” అని అన్నారు.“జేమ్స్ బాండ్‌ల మాదిరిగా బాండ్ పేపర్లు రాసిచ్చి, 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా ‘గ్యారెంటీ’ అన్న మాట లేకుండా, ‘డిక్లరేషన్’ అన్న మాట లేకుండా ప్రతి వర్గాన్ని వంచిస్తున్నారు” అని కేటీఆర్ విమర్శించారు.కేటీఆర్ ప్రభుత్వం పై పలు కీలక అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. బలహీన వర్గాలకు లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్లు కలిపినా 20 వేల కోట్లకు మించకుండా కేటాయించడాన్ని ప్రశ్నించారు. వృద్ధులు, వితంతువులు ఎదురుచూస్తున్న రూ.4,000 పెన్షన్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలకు 18 ఏళ్లు నిండిన కోటి 58 లక్షల మందికి ఇస్తామని చెప్పిన రూ.2,500 మహాలక్ష్మి పథకం ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 లక్షల దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ హామీ అమలు చేయాలన్నారు. రైతులకు రైతు భరోసా పేరుతో రూ.15,000 ఇస్తామని చెప్పి, ఇప్పటికే ఉన్న రైతుబంధునే అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు.

సంక్రాంతికి రావాల్సిన డబ్బులు ఉగాది దాటినా రాకపోవడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు.ఉద్యోగాల విషయంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 11,900 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, ఇది యువతను మోసం చేయడమేనని పేర్కొన్నారు.“మీరు రాసిచ్చిన బాండ్ పేపర్లు ఇవాళ నీటి మీద రాతలైపోయాయి. శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో ప్రతి అడుగునా రాష్ట్ర ప్రజల తరపున మిమ్మల్ని నిలదీస్తాం. హామీలు నిలబెట్టుకోకపోతే వదిలిపెట్టే ప్రసక్తే లేదు” అని కేటీఆర్ హెచ్చరించారు.

# 628,342 ఉద్యోగాలు 20 నెలల్లో ఇచ్చారు: టీడీపీ నేతలు

తిరుపతి మార్చి20

జాబ్ క్యాలెండర్ ప్రకటించారు నారా లోకేష్. యువత మెరిట్ ట్రాన్స్పరెన్సీ టిడిపి కట్టుబడి ఉంది దానికే జాబ్ క్యాలెండర్ అనౌన్స్ చేసామని టీడీపీ నేత పనబాక లక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు సమస్యలు యువతీ యువకుల సమస్యలు ఏపి జిల్లాలో ఏ ఏ ప్రాముఖ్యత ఇవ్వాలి అక్కడ ఏ ఇండస్ట్రీస్ పెడితే ఉపయోగపడుతుంది అని ఆలోచనతో జరిగింది. మొట్టమొదటి సంతకం డీఎస్సీ మీద చేస్తామన్నారు అలాగే విద్యాశాఖ మంత్రి అవ్వగానే 3000 పైచిలుకు ఉద్యోగాలకు సంతకం చేశారు. దావుస్ పర్యటనలో 23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి 25 లక్షలు ఉద్యోగాలని ఏర్పాటు చేశారు ఆ ఘనత కుటుంబ ప్రభుత్వానిదే. 628,342 ఉద్యోగాలు 20 నెలల్లో ఇచ్చారు విద్య పోలీస్ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న యూనివర్సిటీ పోస్టులు 1500. ఇచ్చిన హామీలన్నింటినీ కూడా పూర్తి చేస్తున్నాం దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశాం, 6000 పెన్షన్ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ లో భాగంగా డబ్బులను బ్యాంకులో వేశాను బియ్యం కిసాన్ కింద కూడా రైతులకు అకౌంట్లులో వేశాం. స్వయం అనే బ్రాండ్ ద్వారా మహిళా సాధికారతకు పెద్దపీట వేశారని అన్నారు.

శ్యాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఎదురు చేస్తున్న నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ను విడుదల చేశారు హోం శాఖ విద్యాశాఖ ఆయుర్ ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విభాగం సంబంధించి 20 ఏళ్లుగా నియామకాలు లేక ఇబ్బంది పడుతున్న చాక్ అన్నింటిలో మొదటగా గుర్తించి ముందుకెళ్లారు. పాట అన్నింటిని కూడా లీగల్ గా క్లియర్ చేసి జాబ్ కేలండర్ రిలీజ్ చేశారు.

గతంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి నాలుగు గీసుకోవడానికి కూడా లేని క్యాలెండర్ విడుదల చేశారు అపద్దే మేము పోరాటం చేసాం. 28 రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేశాం. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాటిచ్చి ఎందుకు భర్తీ చేయలేదు. ఆల్రెడీ నియామకాలు చేసిన జాబ్స్ ని గుర్తించి వాటి జాబ్ కలలో చేశారు. ఆగస్టు నెలలో ఏ నియామకాలు అక్టోబర్లో ఏ నియామకాలు గ్రూప్ 1 గ్రూప్ 2 సంబంధించి ఏ నియామకాలు నోటిఫికేషన్ కు సంబంధించి ఎప్పుడు విధులు చేస్తావు అనే వాటిని చాలా క్లారిటీగా ఇచ్చాం. గతంలో డీఎస్సీ 16000 పోస్టులకు పైగా ఇచ్చాం 125 కేసులు ఉన్నాయో హైకోర్టులో 93 సుప్రీంకోర్టులో 10 కేసులు వేసి బీఎస్సీ ని ఆపాలని చూస్తే దాన్ని సాధించాం. ఉన్నత విద్యా మండల్లో ఉన్నటువంటి సమస్యలను క్లియర్ చేసి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేశాం సత్యకుమార్ యాదవ్ కూడా 300కు పైగా హెల్త్ మిగిలిన శాఖలన్నింటిలో కూడా దీంట్లో యాడ్ చేస్తూ ముందుకు వెళ్తున్నాం.

6500 పోస్టులకు సంబంధించినటువంటి కానిస్టేబుల్ లకు స్కాలర్షిప్ తో పాటు నియామక పత్రాలు ఇచ్చాం. వైయస్ ప్రభుత్వం లో జాబ్ క్యాలెండర్ గురించి వెళ్లి అడిగితే రేప్ కేసు అత్యాయత్నం కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వం 19 కేసులు జాబ్ క్యాలెండర్ మీద నిరుద్యోగ యువతీ యువకులపై కేసులు బనాయించారని అన్నారు.

గతంలో జాబ్ క్యాలెండర్ అడిగితే 11 మంది రౌడీ షీట్లను ఓపెన్ చేశారు. బైజుస్ కి విద్యాశాఖ తలకపెట్టారు

ఆ పొద్దుపొద్దున కేసులు రామ పక్ష విద్యార్థితనంగానే పిడిఎఫ్ మీద కానీ ఏ విద్యార్థి సంఘాల మీద కేసును పెట్టిన వెంటనే తొలగించాము. ఒక్క సాక్షి పేపర్ తప్ప మిగతా అందరూ జాబ్ కేలండని స్వాగతించారని అన్నారు.

డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది ఏ విధంగా అయితే కొత్త జీవితం లోకి అడిగిడుతుందో అదే విధంగా నారా లోకేష్ 10 వేల పోస్టులు రిలీజ్ చేసి జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఆనందం కలిగించారు

రాష్ట్రంలో యువతకు ఇదొక మేలుకొలుపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి యువకులు అభివృద్ధి పనులు ముందుకు వెళ్తారు. యువగరంలో ఇచ్చిన మాటను పూర్తిస్థాయిలో నిలబెట్టుకుని ఉగాదికి అదేవిధంగా ఇచ్చిన మాటని నెరవేర్చారు.

వైసిపి ప్రభుత్వం కూల్చే ప్రభుత్వం అయితే నిలబెట్టి కట్టేటువంటి ప్రభుత్వం మాది. గతంలో ఇచ్చిన హామీలు కన్నా ఎక్కువగా పనులు చేసి చూపిస్తున్నటువంటిది ఎన్డీఏ కూటమి. యువత అన్ని విధాల ముందుగా ఉండాలని ప్రయత్నం చేస్తున్నటువంటి నాయకుడు మా యువనేత నారా లోకేష్. యువ నాయకుడు నారా లోకేష్ కు ధన్యవాదాలని అన్నారు.

## ఖతార్లోని కీలక రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం సహా చమురు రిఫైనరీలపై ఇరాన్ భీకర దాడులు

నౌకలపైకీ క్షిపణులు, డ్రోన్లు..ఇజ్రాయెల్ ఉత్తర విద్యుత్ గ్రిడ్ పైనా దాడి..

లక్షల మంది షెల్టర్ లోకి

సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడితో ఇరాన్ ప్రతీకారం

ప్రపంచ దేశాల్లో కలవరం..118 డాలర్లకు చేరిన చమురు ధర

ప్రపంచ స్టాక్ మార్కెట్ల భారీ పతనం...పశ్చిమాసియాకు అమెరికా సైనికుల తరలింపు

ఇరాన్ దాడులను ఖండించిన సౌదీ, యూఏఈ...

ఇరాన్ దౌత్యవేత్తలను బహిష్కరించిన ఖతార్

పలు దేశాల నేతలతో మాట్లాడిన మోదీ

దుబాయ్: పశ్చిమాసియా యుద్ధం పతాక స్థాయికి చేరింది. గల్ఫ్‌లోని చమురు, గ్యాస్ క్షేత్రాలపై గురువారం ఇరాన్ చేసిన భీకర దాడులు కల్లోలం రేపాయి. పలు రిఫైనరీలు మంటల్లో చిక్కుకున్నాయి. నౌకలపైనా ఇరాన్ దాడులతో విరుచుకుపడింది. ఇజ్రాయెల్పై వరుస దాడులు చేసింది. అత్యంత కీలకమైన చమురు వ్యవస్థలపై దాడులతో ప్రపంచ దేశాల్లో కల్లోలం రేగింది. బ్యారెల్ ముడి చమురు ధర ఒక దశలో 118 డాలర్లకు చేరింది. స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఒక్కరోజులోనే భారత్లో రూ. 12.87 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. మరోవైపు పశ్చిమాసియాకు వేల మంది సైనికులను పంపాలని అమెరికా నిర్ణయించినట్లు వచ్చిన వార్తలు మరింత కలవరం రేపాయి. భూతల పోరు మొదలైతే యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో అనే ఆందోళనలు పెరిగాయి. ఇప్పటికే అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో చమురు క్షేత్రాలపై దాడులు మరింత వణుకు పుట్టిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై గురువారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిఖ్, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంలతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. ఉద్రిక్తతలు తగ్గాలని, శాంతి, సుస్థిరత నెలకొనాలని ఆకాంక్షించారు. హర్మూజ్ జల సంధిద్వారా నౌకల రవాణా సురక్షితంగా సాగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. చర్చలు, దౌత్యం ద్వారా సమస్య పరిష్కారం గురించి మెక్రాన్తో మాట్లాడినట్లు ఎక్స్లో మోదీ పేర్కొన్నారు.

## సిక్కోలు జిల్లా కేంద్రంలో డిజిటల్ అరెస్ట్ వలలో

# చిక్కిన విశ్రాంత డీఎమ్&హెచ్ఓ కృష్ణ మోహన్

### ముంబై పోలీసులమంటూ కేటుగాళ్ల బెదిరింపులు

### హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులో ఇరికిస్తామంటూ బ్లాక్ మెయిల్

### 'సెక్యూరిటీ బాండ్' పేరిట దఫదఫాలుగా రూ.56 లక్షల దోపిడీ

### శ్రీకాకుళం టూటౌన్ పీఎస్ లో కేసు నమోదు

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లాకేంద్రంలో మరో భారీ సైబర్ మోసం వెలుగుచూసింది. ‘డిజిటల్ అరెస్ట్’ పేరుతో సైబర్ కేటుగాళ్లు ఓ విశ్రాంత ఉన్నతాధికారిని బురిడీ కొట్టించి అక్షరాలా రూ.56 లక్షలు కాజేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం నగరంలోని పీఎన్ కాలనీకి చెందిన విశ్రాంత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కృష్ణమోహన్ ఈ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని భారీ మూల్యం చెల్లించుకున్నారు.

సైబర్ నేరగాళ్లు

కృష్ణమోహన్ కు ఫోన్ చేసి తాము ముంబై పోలీసులమని పరిచయం చేసుకున్నారు. “మీకు హ్యూమన్ ట్రాఫికింగ్ (మానవ అక్రమ రవాణా) ముఠాతో సంబంధాలు ఉన్నాయి. మీపై కేసు నమోదైంది. మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నాం” అంటూ తీవ్రస్థాయిలో బెదిరించారు. తనకు అలాంటి వారితో ఎలాంటి సంబంధం లేదని, తాను ఎలాంటి తప్పు చేయలేదని కృష్ణమోహన్ ఎంత మొత్తుకున్నా వారు వినిపించుకోలేదు. ఈ కేసు నుంచి బయటపడాలంటే ‘సెక్యూరిటీ బాండ్’ కింద వెంటనే నగదు చెల్లించాల్సిందేనని, లేకపోతే అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో ఆందోళనకు గురైన కృష్ణమోహన్ వారు చెప్పిన విధంగా గత ఏడాది డిసెంబరు 17 నుంచి పలు దఫాలుగా బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేశారు. ఇలా ఏకంగా రూ.56 లక్షల వరకు సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాల్లో జమ చేశారు.

కుటుంబ సభ్యుల ఆరాతో వెలుగులోకి..

కొద్దిరోజులపాటు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన బాధితుడు, చివంకు తన భార్యకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు అప్రమత్తమై దీనిపై ఆరా తీయగా ముంబైలో ఎలాంటి కేసు లేదని, ఇది పూర్తిగా ‘డిజిటల్ అరెస్ట్’ పేరుతో దేశవ్యాప్తంగా జరుగుతున్న మోసమని నిర్ధారించుకున్నారు. వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితుడు కృష్ణమోహన్ శ్రీకాకుళం టూటౌన్‌పోలీసులను ఆశ్రయించారు. సైబర్ మోసంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టూటౌన్ ఎస్ఐ మధుసూదనరావు కేసు నమోదు

చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నాసిరకం విత్తనాలతో నష్టపోయామంటూ వరి కంకులతో రైతుల ధర్నా

ఖమ్మం మర్చి 20

సత్తుపల్లి పట్టణంలోని వెంకటరమణ సీడ్స్ ముందు తమకు విక్రయించిన శ్రీరామ్ సీడ్స్ వారి ఆర్ఎన్ఆర్ 15048 విత్తనాలతో వరి కంకుల నిండా తాలు గింజలు వచ్చి నష్టపోయామంటూ ఆందోళనకు దిగిన రైతులు సిద్ధారం, రేజర్ల, గౌరు గూడెం గ్రామాలకు చెందిన రైతులు వెంకటరమణ సీడ్స్ షాపు యందు శ్రీరామ్ సీడ్స్ వారి ఆర్ఎన్ఆర్ 15048 విత్తనాల 20 ఎిఆ ల బ్యాగ్ ను 1300 రూపాయల చొప్పున 200 బ్యాగులను కొనుగోలు చేసి సుమారు 500 ఎకరాలలో వరి పంట వేశారు..వరి ఈనిన తర్వాత అధిక శాతం కంకులలో తాలువడ్లు రావడంతో వెంకటరమణ సీడ్స్ షాప్ యజమాని ప్రసాదని సంప్రదించడంతో సీడ్స్ వారికి తెలుపుతానంటూ కాలయాపన చేస్తూ పట్టించుకోక పోవడంతో వ్యవసాయ అధికారి యా కీ కూడా తమ సమస్యను తెలిపారు.. ఎంతకు షాప్ అతను పట్టించుకోకపోవడంతో గత ఆరు రోజుల నుండి అతన్ని కలవడానికి ప్రయత్నిస్తున్నా కానీ షాప్ యజమాని షాప్ ను మూసి వెళ్ళిపోతున్నాడని ఈరోజు సుమారు 40 మంది రైతులు ఆందోళనకు దిగారు ..ఈ రోజు కూడా షాప్ అతను మూసి వెళ్లడంతో తమకు దిక్కు ఎవరని ప్రశ్నిస్తూ తాము వెంకటరమణా సీడ్స్ షాపులో విత్తనాలు కొని నాశనమయ్యామని తమను ప్రభుత్వమే ఆదుకొని నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు

## భద్రాచలం సమీపంలో ఐదుగురు యువకులు గల్లంతు

ఆంధ్ర?తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కూనవరం రోడ్డులోని కొల్లుగూడెం ఇసుక ర్యాంపు వద్ద స్నానానికి వెళ్లిన యువకుల్లో ఐదుగురు గల్లంతయ్యారు.స్థానిక సమాచారం ప్రకారం, భద్రాచలానికి చెందిన మొత్తం ఏడుగురు యువకులు నదిలో స్నానానికి దిగగా, ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. అయితే మిగతా ఐదుగురు నీటిలో కనిపించకుండా పోయినట్లు తెలుస్తోంది.

## మార్చి 21న శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో మత్స్య జయంతి

తిరుపతి, 2026 మర్చి 20నాగలాపురం శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో మార్చి 21వ తేదీన మత్స్య జయంతి ఘనంగా జరుగనుంది.ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పి, తోమాల, అర్చన నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 7 నుండి 8.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేదనారాయణస్వామివారికి మత్స్య జయంతి ఉత్సవం (తిరువీధి ఉత్సవం) నిర్వహిస్తారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు శాంతిహోమం, ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఆలయ మాఢవీదులలో ఉరేగుతు భక్తులను అనుగ్రహిస్తారు.ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ సాయంత్రం ఆధ్యాత్మిక, భక్తి, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

హైదరాబాద్ కు చెందిన ముత్తా గౌతమ్ దంపతులు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీని అందజేశారు.

## పదవతరగతి పరీక్ష కేంద్రాలకు

# ఎవరికి మొబైల్ ఫోన్లు అనుమతిలేదు

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 20: విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని,ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని, జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ హెచ్చరించారు.

పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఇన్విజిలేటర్లు (డిఇలు)తో జూమ్ లింక్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్ ద్వారా దిశా నిర్దేశం చేస్తూ పరీక్షా కేంద్రాలకు ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని, ఎవరికి అనుమతి లేదని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రాలకు తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా జరిగేలా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే, నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని, ఎటువంటి అక్రమాలకు అవకాశం లేకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డీఈ లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20(భారత శక్తి) నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ (కాండ్లి) గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆమె, ప్రతిరోజు పారిశుధ్యాన్ని మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పచ్చదనం పెంపొందించాలని పేర్కొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు.

అనంతరం పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, ఇప్పటివరకు రాసిన పరీక్షలపై వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలను ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు. సబ్జెక్టులపై ఉన్న సందేహాలను వెంటనే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని చెప్పారు. పరీక్షల కాలం ముగిసేంతవరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.


ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర సామగ్రిని పంపిణీ చేశారు.

ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసీల్దార్ ప్రభాకర్, ఎంఈవో వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 20 (భారతశక్తి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం కలెక్టరేట్ లో శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు కు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. యువతకు జాబ్ కాలెండర్ విడుదల, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్ల పెంపు, రైతులకు రైతు భరోసా, పేదలకు గృహ నిర్మాణ పథకం వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ములుగు జిల్లాలో రైతులు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రెవెన్యూ సహా అన్ని శాఖలు ప్రజలకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు సిరికొండ మాట్లాడుతూ ప్రభుత్వం మీద నమ్మకం ఉంచిన ప్రజలను మోసం చేయకూడదని, వెంటనే హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఎస్టీ మోర్చా ప్రతినిధి గుగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవింద్రాచారి, జాడి వెంకట్, నగరపు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## దోర్నాల ఘాట్ రోడ్డులో 'దెయ్యాల మలుపు' వద్ద ప్రమాద నివారణ చర్యలు ఇన్వర్టెడ్ మిర్రర్ ఏర్పాటు

ఒంగోలు మార్చి 20(భారత శక్తి)

శ్రీశైలం ఘాట్ రోడ్డులోని అత్యంత ప్రమాదకరమైన బ్లాక్స్పాట్ 'దెయ్యాల మలుపు' వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు దోర్నాల పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వైపాలెం సి.ఐ గారు, దోర్నాల పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా ఇన్వర్టెడ్ మిర్రర్ (ఎనిలవతీబివట ఓతితీతీనీతీ) ఏర్పాటు చేశారు. ఈ మిర్రర్ ఏర్పాటు వల్ల డ్రైవర్లు ముందస్తుగా అప్రమత్తమై, ఎదురెదురు ఢీకొనే ప్రమాదాలను (ఊవజీట-నీని ఇనీశ్రీశ్రీతిబతినీనిబ) నివారించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ఘాట్ రోడ్డులోని ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో కూడా త్వరలో మరిన్ని భద్రతా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరించి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వచ్చే ఏడాది జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)మార్చి 20:

వచ్చే ఏడాది 2027 జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు కీలకమని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. అధికారులు పూర్తి అవగాహనతో క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.జిల్లాలో జనాభా గణన-2027ను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి సెక్షన్ క్లార్క్ లు టెక్నికల్ అసిస్టెంట్లకు మార్చి 20, 22, 23 తేదీలలో మూడు రోజుల పాటు ఇళ్ల జాబితా, గృహ గణన (నూూ) శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనాభా గణన నిర్వహణకు అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశగా ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్) మరియు గృహ గణన మే 11 నుంచి జూన్ 9, 2026 వరకు, రెండో దశగా జనాభా గణన 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారు.జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈసారి జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్ లు , వెబ్ పోర్టల్ ద్వారా గణన చేపడతారని, ప్రజలు స్వయంగా తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు.మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన సందర్భంగా ఇంటి నిర్మాణం, పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీరు, మురుగు పారుదల, మరుగుదొడ్లు, వంటగది వంటి సౌకర్యాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలపై ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తారు.

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, సీపీఓ కిషన్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. జనాభా గణాంక అధికారి రవీంద్ర నాయక్ మండలాల వారీగా గణన బ్లాకుల విభజన, గణన విధానం పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి వి. రామారావు, ఉప గణాంక అధికారి ఎం. రాజేష్, బి. కోటేశ్వరరావు, పర్యవేక్షకులు దున్న శ్యామ్, మండల ప్రణాళికా గణాంక అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నోటి ఆరోగ్యం.. మీ శరీర సౌభాగ్యం, చిన్నపాటి నిర్లక్ష్యం..మీ నోటి ఆరోగ్యానికి పెద్ద నష్టం.. డా అడ్డాల

స్థానిక రమణయ్య పేట వద్ద ఉన్న ఆడబాల ట్రస్ట్ లో శ్రీ సత్య దంత వైద్యశాల వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ నోటి అరోగ్య దినోత్సవం సందర్భంగా మహిళలకు దంత ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధ పట్ల అవగాహన కల్పించి, అందరికీ టూత్ బ్రష్లు, టూత్ పేస్టులందచేసారు.ఈ సందర్భంగా డా అడ్డాల మాట్లాడుతూ "ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 20న జరుపుకుంటారని , నోటి ఆరోగ్యం అంటే కేవలం తెల్లటి దంతాల గురించి మాత్రమే కాదని, ఇది మొత్తం శరీర ఆరోగ్యానికి ప్రతిబింబం అని, నోటిలో బ్యాక్టీరియా పెరిగితే అది గుండె జబ్బులు, మధుమేహం మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని అన్నారు, ?ఆరోగ్యకరమైన చిరునవ్వు కోసం ? రోజుకు రెండుసార్లు (ఉదయం మరియు పడుకునే ముందు) ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్‌తో బ్రష్ చేయాలని, ?ఆహారం తీసుకున్న తరువాత నోటిని శుభ్రం గా ఒక నిమిషం పాటు పుక్కిలించాలని కోరారు, ?ఆహారపు అలవాట్ల లో చక్కెర పదార్థాలు, కూల్ డ్రింక్స్ మరియు జిగటగా ఉండే స్వీట్లను తగ్గించాలని, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలని కోరారు. ?సిగరెట్లు, చుట్టలు మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ఇవి నోటి క్యాన్సర్‌కు ప్రధాన కారణం అవుతాయని, అలాగే ?చిగుళ్ళ నుండి రక్తం కారడం.?నోటి నుండి దుర్వాసన రావడం.?పళ్ళు సలపడం, ?నోటిలో తగ్గని పుండ్లు వంటి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా దంత వైద్యుల ను సంప్రదించాలని సూచించారు. ?"ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుడిని సంప్రదించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పెద్ద సమస్యలను అరికట్టవచ్చని అన్నారు"ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు

# నిబంధనలు పాటించాలి: జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా ప్రతినిధి,మార్చి 20 (భారతశక్తి) : గృహ అవసరాలకు గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకునే వినియోగదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గ్యాస్ సిలిండర్ల కొరత, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు అంటూ కొన్ని మీడియాల్లో వస్తున్న వార్తల నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ గోదాము ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్, సరఫరా ప్రక్రియలో ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల ప్రకారం ప్రతి సిలిండర్ బుకింగ్‌కు మధ్య 45 రోజుల గ్యాప్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ గడువు పూర్తికాకముందు మళ్లీ బుకింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఓటిపి నంబర్ రాదని, కాబట్టి ప్రజలు అనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు రావద్దని సూచించారు. గృహ అవసరాలకు గ్యాస్ బుకింగ్ సంబంధించి గతంలో వచ్చిన మెసేజ్లో ఉన్న తదుపరి బుకింగ్ తేదీ చూసుకుని ఆ తేదీకి మాత్రమే బుకింగ్ చేయాలని, గ్యాస్ బుక్ చేసిన వారికి సంబంధిత గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నిర్దేశిత సమయంలోగా వినియోగదారుల ఇంటి వద్దకే వచ్చి సిలిండర్లను సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్ద గందరగోళం నివారించేందుకు ఓటిపి వచ్చిన వారికి ఒక లైన్ ఏర్పాటు చేసి సిలిండర్లను సరఫరా చేయాలన్నారు. అలాగే ఓటిపి రాని వారికి అవసరమైన సమాచారాన్ని అందించేందుకు ప్రతి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ హెల్ప్ డెస్క్ వద్ద వినియోగదారులకు బుకింగ్ స్టేటస్, ఓటిపి సమాచారం, తదుపరి బుకింగ్ తేదీ, తదితర వివరాలను అందించాలన్నారు.

గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి నిర్దేశిత గ్యాస్ బుక్ లోని కన్జ్యూమర్ నెంబర్ తో రిజిస్టర్ అయిన మొబైల్ నెంబర్ నుంచే వినియోగదారులకు ఓటిపి వస్తుందని, మొబైల్ నెంబర్ మార్పులు అనుమతించబడవని తెలిపారు. ఇది బ్లాక్ మార్కెటింగ్ నివారణ కోసం తీసుకున్న చర్యగా పేర్కొన్నారు. ప్రతి గ్యాస్ సిలిండర్‌కు ప్రత్యేక సీరియల్ నెంబర్ ఉంటుందని, సిలిండర్ దుర్వినియోగం లేదా ఇతరులకు మళ్లింపు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత వినియోగదారుడు మళ్లీ గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్నప్పుడు డెలివరీ సమయంలో ఇదివరకు ఇచ్చిన సిలిండర్ ను నంబర్ సరిచూసుకుని గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకునే వారిపై అవసరమైతే పోలీస్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో 8 ఏజెన్సీల పరిధిలో గృహ అవసరాలకు సంబంధించి 86896, వాణిజ్య అవసరాలకు సంబంధించి 254 గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సుమారు. 943 గృహ అవసరాల గ్యాస్ బుకింగ్ లు జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాకు రోజుకు సుమారు 942 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని, గ్యాస్ కొరత ఎక్కడా లేదని స్పష్టం చేశారు. ప్రజలు భవిష్యత్తులో గ్యాస్ కొరత రావచ్చేమోనని అనుమానాలతో ముందుగానే బుక్ చేసుకోవడం వలన ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు సిలిండర్ల కోసం బారులు తీరాల్సి వస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులు అపోహలను వీడి అనవసరంగా భయపడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోనే గ్యాస్ సిలిండర్ ల కోసం బుకింగ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

గ్యాస్ సిలిండర్ల బుకింగ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో సమగ్ర వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ప్రతి రోజు గ్యాస్ సిలిండర్ల సరఫరా, బుకింగ్స్, ఫిర్యాదులపై నివేదికలు సమర్పించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

కేజీబీవీలు, గురుకులాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు సిలిండర్ల కొరత లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డి ఎం సివిల్ సప్లయ్ క్రిష్ణ వేణి, డి టి విజయ్ కుమార్, సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులున్నారు.

# దళితులకు మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్ పార్టీ:ధర్మ సమాజ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు కరుణాకర్



ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 20 (భారతశక్తి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దళితులకు మొండి చెయ్యి చూపిందని ధర్మ సమాజ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు జేరిపోతుల కరుణాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజల కోసం 450 హామీలు ఇచ్చింది. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొన్ని రకాల సంక్షేమ పథకాలను అందిస్తుందని వాగ్దానాలు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు నడుస్తున్నప్పటికీ సామాజిక ప్రజలకు ఇలాంటి సంక్షేమ పథకాలను అందించకుండా కాలయాపన చేస్తూ,మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాజీవ్ యువశక్తి పేరుతో నిరుద్యోగ యువతకు వ్యాపారాలు చేసుకునేందుకు దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఇంతవరకు వాటి ఊసే లేదు ప్రభుత్వాలు అందించే పథకాలతో తమ జీవితాలు బాగుపడతాయని ఆశతో ఎదురుచూస్తున్న యువతకు నిరాశ ఎదురయిందని ఆ దరఖాస్తులను గాలికి వదిలేసి ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు అప్లికేషన్ చేయుటకు వెబ్సైట్ ఓపెన్ చేశారు కానీ ఆ వెబ్సైట్లో అగ్రికల్చర్, ట్రాన్స్పోర్ట్ సంబంధిత వాటికి మాత్రమే అప్లికేషన్ చేయుటకు అవకాశం ఉందని కిరాణం షాపు, ఫోటో స్టూడియో, ఇంటర్నెట్, ఎలక్ట్రికల్ షాపు, లేడీస్ ఎంపోరియం, టైలరింగ్ షాపు షాపులు పెట్టుకునే వారికి అవకాశం లేక పోవడంతో యువత కు నిరాశ ఎదురయిందని అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా దళితులకు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల స్కీం ఇస్తే దళితుల జీవితాలు బాగుపడతాయని హామీ ఇచ్చింది కానీ ఇప్పటివరకు ఏ పథకం కూడా అమలు చేయడానికి ముందుకు రాని కాంగ్రెస్ పార్టీ. సుమారు 60-70 లక్షలకు పైగా దళితుల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దళితులను విస్మరించిందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బందు స్కీం పెట్టి ఇవ్వకుండా మోసం చేసింది. ఇలా అగ్రవర్ణాల ఏ ప్రభుత్వమైనా మోసం చేస్తున్నాయి. ఇకనైనా దళితులందరు ఐక్యతతో పోరాడాల. రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎలక్షన్లో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ పార్టీకి ఓటు వేసి, అగ్రకుల పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఉద్యాన పంటలపై అవగాహన సదస్సు ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్



భూపాలపల్లి ప్రతినిధి, మార్చి20 (భారత శక్తి) ఉద్యాన పంటలపై అవగాహన సదస్సు శుక్రవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు .

భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ, గంగారం గ్రామంలో దాదాపు ప్రతి కుటుంబం కూరగాయల సాగుపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు.కూరగాయల సాగు రైతులకు తక్కువ కాలంలో ఆదాయం అందించే ముఖ్యమైన పంటగా నిలుస్తుందని, సరైన ప్రణాళికతో సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. సీజన్‌కు అనుగుణంగా సరైన రకాలు ఎంపిక చేసుకోవడం, నాణ్యమైన విత్తనాల వినియోగం, సమతుల్య ఎరువుల వినియోగం, తగినంత నీటి నిర్వహణ, మల్చింగ్ విధానం వంటి ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడి మరియు నాణ్యత పెరుగుతుందని వివరించారు.

అలాగే ఇంటి వద్ద చిన్న స్థాయిలో కూరగాయల తోటలు (కిచెన్ గార్డెన్) ఏర్పాటు చేసుకోవడం ద్వారా కుటుంబానికి పోషకాహారం అందడమే కాకుండా అదనపు ఆదాయం కూడా పొందవచ్చని సూచించారు.

కూరగాయల పంటలలో కనిపించే ముఖ్యమైన చీడపీడలు మరియు వ్యాధులను సమయానికి గుర్తించి సమగ్ర కీటక నియంత్రణ (ఐపీఎం) పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చు తగ్గించి మంచి దిగుబడులు సాధించవచ్చని రైతులకు తెలియజేశారు.అదేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు, ముఖ్యంగా కూరగాయల సాగును ప్రోత్సహించే కార్యక్రమాల గురించి వివరించి, రైతులు వాటిని వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కూరగాయల పందిరి నిర్మాణం చేపట్టిన రైతులకు అందించే ప్రోత్సాహకాలు మరియు ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న ఉచిత కూరగాయల మినీ కిట్లను గ్రామ సర్పంచ్ గారితో కలిసి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారి, ఉద్యాన విస్తరణాధికారి, రాందాస్ , రైతులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# బైంసా ప్రజలకు రమజాన్ శుభాకాంక్షలు సయ్యద్ ఇర్ఫాన్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20 (భారత శక్తి):

బైంసా పట్టణ ప్రజలకు యువ నాయకుడు, మాజీ కౌన్సిలర్ సయ్యద్ ఇర్ఫాన్ రమజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్రమైన రమజాన్ మాసం సోదరభావం, దాతృత్వం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. ఈ పవిత్ర మాసంలో అందరూ శాంతి, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు.

బైంసా పట్టణ ప్రజలతో పాటు తన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆయన హృదయపూర్వక రమజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి




ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి20:

వేల్పుల గ్రామంలో వడ్డేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ ఉచిత పశు వైద్య శిభిరంలో లిగాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని చేపట్టి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారులి, చూడి పరీక్షలు నిర్వహించి, చూడి కట్టని పశువుల ఇబ్బందులను నిపుణుల ద్వారా పరిక్షించి తగిన మందులను పంపిణీ చేశారు, గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు, దూడలకు నట్టల మందులు అందచేశారు, నట్టల నివారణ వలన కలిగే లాభాలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.పి.రెడ్డి, సిబ్బంది వంశీ, ఆకేష్, సుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాలో జాప్యం వినియోగదారులకు కృపా గ్యాస్ మేనేజర్ అజయ్ పారక్ విజ్ఞప్తి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 20(భారత శక్తి) ముధోల్ నియోజకవర్గ పరిధిలోని బైంసా పట్టణం సహా అన్ని మండలాలు, గ్రామాల్లో ఉన్న ఇండెన్ (కృపా) గ్యాస్ వినియోగదారులకు కృపా గ్యాస్ సప్లయర్స్ మేనేజర్ అజయ్ పటాక్ విజ్ఞప్తి చేశారు. గత 26 రోజులుగా అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ఐఓసీ బాటిలింగ్ ప్లాంట్ నుంచి గ్యాస్ సిలిండర్ల సరఫరాలో కొంత జాప్యం జరుగుతోందని తెలిపారు.

ఈ నేపథ్యంలో వినియోగదారులు ఓపికతో సహకరించాలని కోరారు. సిలిండర్ పొందిన 30 రోజుల అనంతరం తప్పనిసరిగా తమ రిజిస్టర్డ్ ఫోన్ నంబర్ ద్వారా బుకింగ్ నమోదు చేసుకోవాలని సూచించారు. మిస్ కాల్ బుకింగ్ నంబర్ 84549 55555, వాట్సాప్ ద్వారా 75888 88824 నంబర్‌కు “REFIL అని టైప్ చేసి పంపడం ద్వారా, అలాగే ఆల్ ఇండియా నంబర్ 77189 55555 ద్వారా కూడా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.

ఆయిల్ కంపెనీ నిబంధనల ప్రకారం డెలివరీ సమయంలో ద్వారా మాత్రమే సిలిండర్లు అందజేయబడతాయని, బుకింగ్ లేకుండా ణాజ కోడ్ లేకపోతే సరఫరా చేయబడదని స్పష్టం చేశారు. వినియోగదారులు బుకింగ్ చేసిన తేదీల క్రమంలోనే సిలిండర్లు అందజేయబడతాయని పేర్కొన్నారు.

అలాగే గ్రామాల ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు సహకరించాలని, డెలివరీ సిబ్బందితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు.




# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ‘ఇఫ్తార్’ విందు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20(భారత శక్తి)కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యతకు ఇటువంటి వేడుకలు ప్రతీకలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో తాను బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అనేక కార్యక్రమాలు చూసినా, ఇంత సక్రమంగా, క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చూడటం ఆనందంగా ఉందని అన్నారు. ఏ కార్యక్రమమైనా ఇలాంటి ఘనతతో నిర్వహిస్తేనే అది అందరికీ చిరస్మరణీయంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

ఇలాంటి గెట్-టు-గెదర్ కార్యక్రమాలు కేవలం విందు కోసం మాత్రమే కాకుండా, అధికారుల మధ్య, ప్రజల మధ్య ఉన్న దూరాలను తగ్గించడానికి వేదికలుగా ఉపయోగపడతాయని తెలిపారు. అధికారుల మధ్య సత్సంబంధాలు పెంపొందితే జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని చెప్పారు.

రంజాన్ మాసం పవిత్రతను ప్రస్తావిస్తూ, ఇది ఆత్మశుద్ధి, నియమ నిష్ఠలకు ప్రతీక అని, నెల రోజుల పాటు పాటించే క్రమశిక్షణను జీవితాంతం కొనసాగించాలని సూచించారు. కుల, మత భేదాలు పక్కన పెట్టి, తోటి మనిషికి సహాయం చేయడం ప్రతి మతం చెప్పే ప్రధాన సందేశమని స్పష్టం చేశారు.

జిల్లాలో బతుకమ్మ, రంజాన్, ఉగాది వంటి పండుగలను అన్ని వర్గాల



ప్రజలు కలిసి జరుపుకోవడం మన సంస్కృతిలోని ఐక్యతకు నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు.

అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు, జిల్లా ప్రజలకు ఉగాది ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కలెక్టరేట్ మహిళా సిబ్బందికి పంచాయతీ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చీరలను కలెక్టర్ పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినం రైతుబిడ్డగా చేనులోకి దిగిన: బైంసా మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 20 (భారత శక్తి) ఉగాది పర్వదినం సందర్భంగా నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో అరుదైన, ఆదర్శప్రాయమైన దృశ్యం చోటుచేసుకుంది. బైంసా మున్సిపల్ చైర్మన్ తొమ్మొల్ల దత్తాత్రి తన పదవిని పక్కనబెట్టి, రైతుబిడ్డగా తన మట్టితో ఉన్న అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు.పండుగ ఉదయం,



సంప్రదాయ దుస్తుల్లో తన స్వంత వ్యవసాయ భూమికి చేరుకున్న ఆయన, ఎద్దులతో అరక పట్టి చేనును దున్నడం అందరినీ ఆకట్టుకుంది. పండుగ రోజున సాధారణంగా శుభాకాంక్షల కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొనే నాయకులకంటే భిన్నంగా వ్యవహరించిన దత్తాత్రి చర్య ప్రజల్లో చర్చనీయాంశమైంది.అదే సమయంలో, ఉగాది పర్వదినం సందర్భంగా హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మామిడి తోరణాలతో ఇల్లు అలంకరించారు. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ ఆచారాలను పాటిస్తూ, సంప్రదాయ విలువలను కాపాడారు.చిన్ననాటి నుంచి వ్యవసాయం పట్ల మక్కువ కలిగిన ఆయన, ఎంత ఉన్నత పదవిలో ఉన్నా రైతుగా తన మూలాలను మరచిపోలేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. “వ్యవసాయం మన సంస్కృతి, రైతు జీవితం మన బలమైన పునాది” అనే భావాన్ని ఆయన తన చర్య ద్వారా తెలియజేశారు.స్థానిక రైతులు, గ్రామస్తులు ఆయన ఈ ప్రయత్నాన్ని ప్రశంసించారు. పండుగ రోజు మట్టితో మమేకమై పనిచేయడం ద్వారా యువతకు మంచి సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. నాయకులు కూడా రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యలపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు.అలాగే, ఉగాది పర్వదినం కొత్త ఆరంభాలకు ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి రోజున చేనులో పని చేయడం ద్వారా ప్రకృతితో అనుబంధాన్ని మరింత బలపరచుకోవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఘటన బైంసా ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, సామాజిక మాధ్యమాల్లో కూడా విస్తృతంగా పంచుకుంటున్నారు ఉగాది పండుగ సందేశం అయిన కొత్త ఆశలు, కొత్త సంకల్పాలను ఆచరణలో చూపించిన దత్తాత్రి చర్య, సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# నూర్ మస్జిద్ లో ఘనంగా ఇఫ్తార్: బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20(భారత శక్తి)

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని నూర్ మస్జిద్‌లో ఘనంగా ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించబడింది. పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బి. నారాయణ రావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై, ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. అలాగే బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి (దత్తు), వైస్ చైర్మన్ మిర్జా ఇద్రిస్ బేగ్, వార్డ్ నెంబర్ 26 కౌన్సిలర్ అబ్బా షబీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నోమాన్, శంకర్ చంద్రే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, రమజాన్ మాసం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు.




# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్

## -విద్యార్థులతో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 20: శుక్రవారం జుక్కల్ మండలంలో పర్యటించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం కింద జుక్కల్ మండలంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల పనుల పురోగతిని సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల వేగం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

తదనంతరం ఆక్సిజన్ పార్క్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్‌లో వృక్షాల సంరక్షణ, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.



# 'డెకాయిట్' కోసం ప్రతి సీన్ రెండుసార్లు చిత్రీకరణ.. ఎందుకో చెప్పిన అడవి శేష్

విలక్షణ నటుడు, రచయిత అడివి శేష్ తన రాబోయే చిత్రం 'డెకాయిట్' ప్రమోషన్లలో భాగంగా ద్విభాషా చిత్రాల చిత్రీకరణలో ఎదురయ్యే సవాళ్లు, అనుభవాలను పంచుకున్నారు. తాను, దర్శకుడు షానీల్ డియో కలిసి ఈ సినిమాకు కథ రాశామని, షూటింగ్ సమయంలో తమ మధ్య అద్భుతమైన స్వేచ్ఛ ఉండేదని ఆయన తెలిపారు. తాజాగా ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శేష్ ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ద్విభాషా చిత్రాల రూపకల్పన గురించి శేష్ వివరిస్తూ, "సెట్స్‌లో మా ఇద్దరి మధ్య ఎలాంటి దాపరికాలు లేని నిజాయతీ ఉండేది. ఒక షాట్ నాకు నచ్చకపోయినా, ఆయనకు నచ్చకపోయినా ముఖం మీదే చెప్పేసుకునేంత స్వేచ్ఛ మాకుంది. వృత్తిపరమైన అడ్డంకులు ఏవీ లేకపోవడం మాకు కలిసొచ్చింది. దీన్నే నిజమైన భాగస్వామ్యం అంటారు. దర్శకుడు షానీల్ మాతృభాష హిందీ కాగా, నేను తెలుగు వాడిని. దీంతో రెండు భాషల్లోని నేటివిటీ, భావోద్వేగాలు



సరిగ్గా పండేలా చూసుకునే బాధ్యతను పంచుకున్నాం" అని తెలిపారు. షూటింగ్ ప్రక్రియను వివరిస్తూ, "దర్శకుడిగా షానీల్ ముందుగా సీన్ యొక్క మూడ్‌ను సరిగ్గా సెట్ చేసుకోవడానికి హిందీలో చిత్రీకరించేవారు. ఆ తర్వాత, తెలుగు నేటివిటీకి అనుగుణంగా నేను ఆ సీన్‌ను మార్పులు చేసి నటించేవాడిని. ఆయన అనుకున్న విధంగానే సీన్ వచ్చిందో లేదో సరిచూసుకునేవాళ్లం. ఇలా ప్రతీ సీన్‌ను, ప్రతీ డైలాగ్‌ను, ప్రతీ టేక్‌ను హిందీకి వేరుగా, తెలుగుకు వేరుగా చిత్రీకరించాం. కొన్నిసార్లు రెండు భాషల్లో స్క్రిప్ట్‌లను కూడా విభిన్నంగా ట్రీట్ చేశాం. ఉదాహరణకు, తెలుగులో ఒక పంచ్ డైలాగ్ సీన్ ప్రారంభంలో ఉంటే, హిందీలో అదే డైలాగ్ సీన్ చివరిలో లేదా తర్వాతి సీన్‌లో ఉండొచ్చు. ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టు ఈ మార్పులు చేశాం" అని అడివి శేష్ చెప్పుకొచ్చారు. సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న 'డెకాయిట్' చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సినిమా

# సెకండాఫ్ బాగుందంటే..!





దాదాపు 14 ఏళ్ల తర్వాత పవన్ కల్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో వచ్చిన సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. ఉగాది సందర్భంగా ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కాగా.. అదే రోజు సాయంత్రం చిత్ర బృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. యూఎస్ ప్రీమియర్స్ నుంచే ఈ మూవీకి డివైడ్ టాక్ వచ్చింది. దీంతో సక్సెస్ మీట్‌లో మాట్లాడిన దర్శకుడు.. తాను తీసేది కమర్షియల్ ఎంటర్‌టైనర్ అని మొదటి రోజు నుంచి చెప్పానన్నాడు. ఒక కళాత్మక సినిమా, ఇక కళాఖండం చేస్తున్నానని తాను చెప్పలేదన్నాడు. కొందరు వింటేజ్ పవన్ కల్యాణ్ కావాలంటారని, మరికొందరు ఇలా ఇంకెంత కాలం, కొత్తగా తీయమని అంటారని వెల్లడించాడు. ప్రతీ క్యారెక్టర్ అద్భుతంగా పండటం వల్ల అందరూ సెకండాఫ్ బాగుందని అంటున్నారని చెప్పాడు. సెకండాఫ్ బాగుందంటే ఫస్టాఫ్ బాగా లేనట్లు కాదని, ఫస్టాఫ్ కంటే బాగుందని, సెకండాఫ్ ఎక్స్ట్రార్డినరీగా ఉండటంతో ఫస్టాఫ్ అలా అనిపించిందని పేర్కొన్నాడు. తన నుంచి అద్భుతమైన కళాఖండాన్ని ఎక్స్ పెక్ట్ చేసి ఉంటే క్షమించాలని, తనకు ఇదే వచ్చని, ఇలానే చేస్తానని చెప్పాడు.




# అదో గొప్ప గౌరవం

'ఎన్టీఆర్ నేషనల్ అవార్డు' అందుకోవడాన్ని తన జీవితంలో గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. 'చరిత్ర కర్తగా నిలిచిన నందమూరి తారక రామారావు.. తన పేరుతోనే లలిత కళలను ముందుకు తీసుకొని వెళ్లిన మహా కళాకారుడు. ఎన్టీఆర్ అంటే.. ఎన్ నాట్యం, టీ తాళం, ఆర్ రాగంతో కూడిన కళల సమ్మేళనం. తెలుగు సినిమాకు ఉన్న కీర్తిని ఖండాంతరాలకు చేర్చిన మహానుభావుడు. దేవుడు ఎలా ఉంటాడో మనకు తెలియకపోయినా ఆయన పోషించిన పాత్రల ద్వారా దేవుడిని మన కళ్ల ముందుంచిన అపూర్వ ప్రతిభ. రామారావు జన్మించిందే సినిమాల కోసం అన్నట్టుగా, ఆయన లేని తెలుగు సినిమా ఊహించలేనిది. అలాంటి మహానుభావుని పేరుతో ఉన్న 'ఎన్టీఆర్ నేషనల్ అవార్డు' నాకు లభించడం, నా జీవితంలో గొప్ప గౌరవంగా భావిస్తున్నాను' అంటూ చిరు ఎమోషనల్ అయ్యారు. మరోవైపు 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' వేదికపై చిరంజీవిని 'ఎన్టీఆర్ నేషనల్ అవార్డు'తో గౌరవించడం యావత్ సినీ ప్రపంచాన్ని సంబరాల్లో ముంచెత్తింది. ఈ అద్భుత ఘట్టంపై ఆయన కుమారుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తన సంతోషాన్ని, గర్వాన్ని పంచుకున్నాడు. 'మా కుటుంబానికి ఇది అత్యంత గర్వకారణమైన, భావోద్వేగపూరితమైన క్షణం. చిరంజీవి సినిమాపై చూపే అంకితభావం, అకుంఠిత దీక్ష తరతరాలకు స్ఫూర్తిదాయకం. కేవలం ఒక తండ్రిగా మాత్రమే కాకుండా, ఒక నటుడిగా ఆయన సాగించిన సుదీర్ఘ ప్రయాణం నేటి యువ హీరోలకు ఒక పాఠ్యపుస్తకం లాంటిది' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు.



# ఫెస్టివ్ మూడ్

చి.ల.సౌ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించిన ముద్దుగుమ్మ రుహానీ శర్మ. ఫస్ట్‌మూవీతోనే తెలుగు కుర్రాళ్ల హృదయాలను దోచేసింది. హిట్, డర్టీ హరి, నూటొక్క జిల్లాల అందగాడు, హర్, సైంధవ్, ఆపరేషన్ వాలెంటైన్, శ్రీరంగనీతులు, లవ్ మీ చిత్రాలతో అలరించిన ఈ అమ్మడు ఆ తర్వాత సరైన క్రేజ్ మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. టాలీవుడ్ లో అడపాదడపా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈ బ్యూటీ.. బాలీవుడ్ లోనూ తన అదృష్టం పరీక్షించుకుంది. ప్రస్తుతం తెలుగులో ఆల్కహాల్ మూవీలో నటిస్తోంది రుహానీ. ఇక ఈ చిన్నది తన అంద చందాలతో కుర్రాళ్లను పిచ్చెక్కిస్తోంది. ఇటీవలే గ్లామర్ గేట్లు ఎత్తేసి అందాలు ఆరబోసిన రుహానీ.. తాజాగా షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఉగాది పండుగ ఉత్సాహాన్ని హుందాగా, సంప్రదాయబద్ధంగా, హృద్యమైన ఆకర్షణతో జరుపుకుంది. విశిష్టమైన అల్లికలు, పండుగ రంగులు ప్రస్ఫుటంగా కనిపించే క్లాసిక్ చీరను ధరించి మెరిసిపోతోంది.

## ధురంధర్2 చిత్రానికి రామ్ చరణ్ రివ్యూ



బాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ ది రివెంజ్' చిత్రంపై గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రశంసల వర్షం కురిపించారు. నిన్న మార్చి 19న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి స్పందనతో దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలో, సినిమా చూసిన అనంతరం చరణ్ సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ చిత్రం చాలా సహజంగా, ఆద్యంతం ఆకట్టుకునేలా, ప్రభావవంతంగా ఉందని పేర్కొన్నారు. దర్శకుడు ఆదిత్య ధర్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారని, భావోద్వేగాలను, భారీతనాన్ని చక్కగా మిళితం చేశారని కొనియాడారు. ప్రధాన పాత్రలో నటించిన రణ్‌వీర్ సింగ్ అత్యద్భుతమైన నటన కనబరిచారని, తన తీవ్రతతో ఆద్యంతం ప్రేక్షకులను కట్టిపడేశారని కితాబిచ్చారు. నటులు మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ తమ పాత్రల్లో అద్భుతంగా ఒదిగిపోయారని ప్రశంసించారు. సారా అర్జున్ నటన అద్భుతమని, శాశ్వత్ సచ్‌దేవ్ సంగీతం సినిమా స్థాయిని పెంచిందని వివరించారు. ఇంత మంచి సినిమాను నిర్మించి, భారతీయ సినిమాలో ఒక గొప్ప చిత్రంగా నిలిపినందుకు జియో స్టూడియోస్, జ్యోతి దేశ్‌పాండేలను అభినందించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మొత్తానికి రామ్ చరణ్ తన శుభాకాంక్షలు

## 'వంద దేవుళ్లు' చిత్రం ఫస్ట్ లుక్ విడుదల చేసిన మంచు విష్ణు




కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోని నటిస్తున్న తాజా చిత్రం 'వంద దేవుళ్లు'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు మంచు విష్ణు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫస్ట్ లుక్‌ను పంచుకుంటూ మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నిజమైన భావోద్వేగాలు, కుటుంబం చుట్టూ సాగే ప్రయాణం ఇది. వారు జీవించిన జీవితమే ఈ కథ. 'వంద దేవుళ్లు' ఫస్ట్ లుక్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఈ లుక్ చాలా ఇంటెన్స్‌గా, హృద్యంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని 'ఫ్యామిలీ బయోపిక్' అని అభివర్ణించారు. ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ ఆంటోని, దర్శకుడు శశి, నటి శ్వాసికతో పాటు చిత్ర యూనిట్ మొత్తానికి ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. విభిన్నమైన కథాంశాలతో అలరించే విజయ్ ఆంటోని, ఈసారి కూడా ఒక ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నారని ఈ లుక్ స్పష్టం చేస్తోంది.

## ఆ యాక్సిడెంట్ నా జీవితాన్ని తలకిందులు చేసింది: 'ఆషికీ' ఫేమ్ అను అగర్వాల్

బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ఆషికీ' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన నటి అను అగర్వాల్. మోడల్ గానూ ఎంతో గుర్తింపు పొందారు. 1999లో తన జీవితాన్ని మార్చేసిన ఘోర రోడ్డు ప్రమాదం గురించి తాజాగా ఆమె సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ ప్రమాదం తన ముఖంపై, ఆరోగ్యంపై ఎంతటి ప్రభావం చూపిందో, సుదీర్ఘకాలం పాటు సాగిన తన కోలుకునే ప్రయాణం గురించి ఆమె వివరించారు. "ప్రజలు నా ముఖం గురించే మాట్లాడారు. కానీ దెబ్బతిన్నది ముఖం మాత్రమే కాదు, నా శరీరం మొత్తం తీవ్రంగా ప్రభావితమైంది. నేను చాలా బాధ అనుభవించాను" అని అను తన పోస్ట్‌లో పేర్కొన్నారు. "సంపూర్ణ ఓర్పు, అంగీకారం, సంతోషంతో నన్ను నేను బాగుచేసుకోవడానికి అంకితమయ్యాను. శరీరం మొత్తం దెబ్బతినడంతో, కోలుకోవడానికి చాలా సమయం పట్టింది" అని ఆమె తెలిపారు. "యోగా, క్రమశిక్షణ, ఓపిక, మైండ్‌ఫుల్ లివింగ్, దైవశక్తిపై నమ్మకం వంటివే నన్ను అద్భుతంగా కోలుకునేలా చేశాయి. ప్రకృతితో మమేకమవడం, ముఖ్యంగా నవరాత్రుల సమయం నా ఆరోగ్యం మెరుగుపడటానికి చాలా సహాయపడింది. నా సంపూర్ణ స్వస్థతకు ఇదే పునాది" అంటూ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యానికి బానిసై...
# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



రేగొండ, మార్చి 20( భారత శక్తి): మద్యానికి బానిసై కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అంగర శంకర్ (32) కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు.ఈ తరుణంలో మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. ఈనెల 16న భార్యాభర్తల మధ్య గొడవ జరగగా 17న కూలి పనికి వెళ్తానని చెప్పి గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలో పడిపోయాడు. గుర్తించిన గ్రామస్తులు సమాచారాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయగా వారు పరకాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందించారు. శనివారం పరిస్థితి విషమించడంతో వరంగల్ లోని ఎంజిఎం దవాఖానాకు తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయాడు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. మృతునికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.

## జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్‌ఉల్‌ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, మార్చి 20 ( భారత శక్తి): జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల (జకాత్) ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనం దంగా, మత సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచిం చారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



## కోలుకొండ గ్రామ ప్రజలకు
# ఉగాది పండుగ శుభాకాంక్షలు

జనగామ ప్రతినిధి, మార్చి 20 (భారత శక్తి): జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా గౌడ సంఘం తరుపున గటం కుండ ముస్త్యాల హరిబాబు,అరవింద్, కంట్ల మహేశ్వరస్వామికి సంప్రదాయం ప్రకారం ఉగాది పచ్చడి, బక్షాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోతి స్రవంతిప్రవీణ్, గ్రామ గౌడ సంఘము అధ్యక్షులు కన్న రామ్మూర్తి, గ్రామ పెద్దలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# మైదాకు బదులుగా ఇవి..!




**మైదా పిండి.. మనం తీసుకునే ఆహారంలో ఎక్కువగా కనిపించే పదార్థం. బ్రెడ్, సమోసాలు, కేకులు, బిస్కట్లు, బోండాలు.. ఇలా చెప్పకుంటూ పోతే చాలా ఆహార పదార్థాల్లో మైదా కనిపిస్తుంటుంది. అయితే ఈ పిండిలో శరీరానికి కావాల్సిన పోషకాలు తక్కువ మోతాదులో ఉంటాయి. అలాగే రక్తంలోని చక్కెర స్థాయులను అమాంతం పెంచేస్తుంది. అయితే రుచిగా ఉంటుందనో, తేలిగ్గా వంట పూర్తవుతుందనో చాలామంది ఈ పిండిని వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో మైదాకు బదులుగా కొన్ని పిండి పదార్థాలను ఆహారంలో చేర్చుకోవచ్చంటున్నారు నిపుణులు. ఫలితంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చంటున్నారు.**

**రాగి పిండి**

ఇటీవలి కాలంలో ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకునేవారి సంఖ్య పెరుగుతోంది. ఇందులో భాగంగా చిరుధాన్యాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఇందులో రాగులు ముందు వరుసలో ఉంటాయి. రాగుల్లో క్యాల్షియం, ఐరన్‌తో పాటు అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవే. రాగి పిండితో రోటీల దగ్గర్నుంచీ లడ్డూల వరకు పలు వంటకాలు చేసుకోవచ్చు. అంతేకాదు.. మైదా పిండి లాగా సాగే గుణం కూడా దీనికి ఉండదు. ఇందులోని క్యాల్షియం ఎముకల దృఢత్వానికి ఉపయోగపడుతుంది. పిల్లల దగ్గర్నుంచీ పెద్దల వరకు ప్రతి ఒక్కరూ నిస్సంకోచంగా రాగి పిండిని తీసుకోవచ్చంటున్నారు నిపుణులు.

**ఓట్స్ పిండి**

బరువు తగ్గాలనుకునే వారు చాలామంది ఓట్స్‌ని ఆహారంలో భాగం చేసుకుంటారు. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. మాంసకృత్తులు, పీచు అధిక మొత్తంలో ఉంటాయి. పీచు వల్ల తిన్న వెంటనే కడుపు నిండిన భావన కలుగుతుంది. అలాగే శరీరానికి కావాల్సిన ఇతర పోషకాలు కూడా ఇందులో మెండుగా ఉంటాయి. ఈ క్రమంలోనే మైదాకు బదులుగా ఓట్స్ పిండిని కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఓట్స్ పిండితో ప్యాన్‌కేక్స్, రోటీలు, కుకీస్, మఫిన్స్‌తో పాటు మసాలా వడలు.. మొదలైనవి కూడా చేసుకోవచ్చు.



**జొన్న పిండి**

జొన్నల్లో శరీరానికి కావాల్సిన పోషకాలు అధికంగా ఉంటాయి. ఒకప్పుడు వీటిని ప్రధాన ఆహారంగా తీసుకునేవారు. బియ్యం వినియోగం పెరగడంతో వీటి ప్రాధాన్యం తగ్గింది. అయితే ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకునేవారు జొన్నలకు ఇటీవల కాలంలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది జీర్ణశక్తిని మెరుగుపరచడంతో పాటు శరీర బరువుని అదుపులో పెట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. జొన్న పిండితో రొట్టెలతో పాటు దోశలు, ఉప్మా, లడ్డూలు, మఫిన్లు, మురుకులు.. మొదలైనవి కూడా చేసుకోవచ్చు. మైదా పిండికి బదులుగా ఆహారంలో జొన్న పిండిని భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందచ్చంటున్నారు నిపుణులు.



**గోధుమ పిండి**

రిఫైన్డ్ గోధుమల నుంచి మైదా పిండిని తయారు చేస్తారు. ఈ క్రమంలో పలు రసాయనాలనూ కలుపుతారు. అందువల్లే ఇది తెలుపు రంగులో ఉంటుంది. అయితే మైదా కంటే గోధుమ పిండితో చేసిన వంటకాలు మంచివంటున్నారు నిపుణులు. భారతీయ వంటకాల్లో ఎప్పట్నుంచో గోధుమ పిండికి ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో ఫైబర్, బి విటమిన్లు.. మొదలైన పోషకాలు ఎక్కువగా ఉంటాయి.

## చెత్త ఏరుకునే నెపంతో...మోటార్ల దొంగతనం

* **మహిళలను పట్టుకున్న స్థానికులు.. పోలీసులకు అప్పగింత**

భూపాలపల్లి ప్రతినిధి, మార్చి 20 (భారత శక్తి): పట్టపగలు గ్రామాల్లో ఎవరు లేని సమయంలో వచ్చి చెత్త ఏరుకునే నెపంతో నీళ్ల మోటార్లు దొంగలించే మహిళలను స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం తిరుమలగిరి గ్రామంలో ప్రజలు పనులకు వెళ్ళిన తర్వాత గ్రామంలో చొరబడిన వరంగల్, శివనగర్ ప్రాంతానికి చెందిన మహిళలు తూర్పాటి ప్రేమ,నూనె మల్లమ్మ,సొగల సమ్మక్క, రుద్రాక్ష స్వాతి, తూర్పాటి మైసమ్మ పనికిరాని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు ఏరుకుంటున్నట్లు నటించి,ఊర్లో ఉన్న విద్యుత్ మోటార్లను సంచిలో వేస్తుండగా గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.గ్రామస్తుడు రవీందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో చెత్త ఏరుకులో నెపంతో వచ్చి నీళ్ళ మోటర్లను దొంగతనం చేయుటకు రాయత్నించినందుకు పై వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద అపరిచిత వ్యక్తులు తిరుగుతున్నట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# 'ఓట్స్'తో మెరిసే చర్మం!

**ఓట్స్.. పోషకాహారంగా దీనికి పేరుంది. అయితే దీన్ని సౌందర్య పోషణలోనూ భాగం చేసుకోవడం వల్ల అందం ఇనుమడిస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..**



**ముఖ కాంతికి..**

ఓట్‌మీల్ మంచి ఫేస్‌వాష్‌గానూ పనిచేస్తుంది. గోరువెచ్చటి నీటిలో కొన్ని ఓట్స్ వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీనికి టీస్పూన్ తేనె కలిపి.. ఈ మిశ్రమంతో ముఖంపై మునివేళ్లతో గుండ్రంగా రుద్దాలి. తద్వారా చర్మ రంధ్రాల్లో పేరుకున్న దుమ్ము, ధూళి తొలగిపోయి ముఖం శుభ్రపడుతుంది. అలాగే తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల చర్మం కాంతివంతమవుతుంది అంటున్నారు నిపుణులు.

**తేమ నిలిచి ఉండేలా..**

మనం రోజూ ఎన్నో పనులతో అలసిపోతుం టాం.. ఇలాంటి సమయంలో గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది. అయితే ఇందులో ఒక కప్పు ఓట్స్, కొన్ని చుక్కల లావెండర్ నూనె వేయాలి. ఈ మిశ్రమంతో స్నానం చేస్తే మరింత మంచి ఫలితం ఉంటుంది. ఇందులో ఉపయోగించిన ఓట్స్ చర్మాన్ని శుభ్రం చేయడంతో పాటు తేమ నిలిచి ఉండేలా చేస్తుంది. అలాగే లావెండర్ చర్మాన్ని సువాసనభరితం చేస్తుందని చెబుతున్నారు నిపుణులు. దురద, అలర్జీ.. వంటివి క్రమంగా తగ్గుముఖం పడతాయని కూడా సూచిస్తున్నారు.

# వార్డ్‌రోబ్.. సువాసనభరితంగా!

**దుస్తులు అమర్చే వార్డ్‌రోబ్ ఎప్పడూ మూసే ఉండడం వల్ల ఒక్కోసారి అందులో నుంచి అదో రకమైన వాసన వస్తుంటుంది. అలా జరగకుండా ఉండాలంటే ఈ చిట్కాలు ప్రయత్నించవచ్చంటున్నారు నిపుణులు.**



* వార్డ్‌రోబ్ ఎప్పుడూ తాజాగా, పరిమళభరితంగా ఉండాలంటే లావెండర్, జెరానియం.. వంటి అత్యవసర నూనెల్ని అరల మూలల్లో, ఖాళీల్లో స్ప్రే చేయాలి.
* ఓ చిన్న గంధపు చెక్కను వార్డ్‌రోబ్ మూలలో ఉంచడం వల్ల కూడా అందులోంచి పరిమళాలు వెదజల్లేలా చేయచ్చు.
* సహజ పదార్థాలతో తయారుచేసిన సబ్బుల్ని ఒక సన్నటి కాటన్ క్లాత్‌లో చుట్టి వార్డ్‌రోబ్ మూలల్లో అమర్చాలి. తద్వారా ఈ సబ్బుల నుంచి వెదజల్లే పరిమళాలు అల్మరా అంతా పరచుకుంటాయి.
* చిన్న చిన్న రంధ్రాలున్న ఒక జార్‌లో కొన్ని కాఫీ గింజల్ని పోసి.. ఆ జార్‌ని వార్డ్‌రోబ్‌లో అమర్చినా అందులోని దుర్వాసనలు తొలగిపోయి.. క్లోజెట్ పరిమళభరితంగా మారుతుంది.
* అలాగే సహజ పదార్థాలతో, మూలికలతో తయారు చేసిన పరిమళభరిత శాషేలను కూడా వార్డ్‌రోబ్‌లో ఉంచచ్చంటున్నారు నిపుణులు.



# ఉగాది పర్వదినం రైతుబిడ్డగా చేనులోకి దిగిన భైంసా మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 19 (భారత శక్తి) : ఉగాది పర్వదినం సందర్భంగా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో అరుదైన, ఆదర్శప్రాయమైన దృశ్యం చోటుచేసుకుంది. భైంసా మున్సిపల్ చైర్మన్ తొమ్మొల్ల దత్తాత్రి తన పదవిని పక్కనబెట్టి, రైతుబిడ్డగా తన మట్టితో ఉన్న అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు. పండుగ ఉదయం, సంప్రదాయ దుస్తుల్లో తన స్వంత వ్యవసాయ భూమికి చేరుకున్న ఆయన, ఎద్దులతో అరక పట్టి చేనును దున్నడం అందరినీ ఆకట్టుకుంది. పండుగ రోజున సాధారణంగా శుభాకాంక్షల కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొనే నాయకులకంటే భిన్నంగా వ్యవహరించిన దత్తాత్రి చర్య ప్రజల్లో చర్చనీయాంశమైంది. అదే సమయంలో, ఉగాది పర్వదినం సందర్భంగా హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మామిడి తోరణాలతో ఇల్లు అలంకరించారు. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ ఆచారాలను పాటిస్తూ, సంప్రదాయ విలువలను కాపాడారు. చిన్ననాటి నుంచి వ్యవసాయం పట్ల మక్కువ కలిగిన ఆయన, ఎంత ఉన్నత పదవిలో ఉన్నా రైతుగా



తన మూలాలను మరచిపోలేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. "వ్యవసాయం మన సంస్కృతి, రైతు జీవితం మన బలమైన పునాది" అనే భావాన్ని ఆయన తన చర్య ద్వారా తెలియజేశారు. స్థానిక రైతులు, గ్రామస్తులు ఆయన ఈ ప్రయత్నాన్ని ప్రశంసించారు. పండుగ రోజు మట్టితో మమేకమై పనిచేయడం ద్వారా యువతకు మంచి సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. నాయకులు కూడా రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యలపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. అలాగే, ఉగాది పర్వదినం కొత్త ఆరంభాలకు ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి రోజున చేనులో పని చేయడం ద్వారా ప్రకృతితో అనుబంధాన్ని మరింత బలపరచుకోవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఘటన భైంసా ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, సామాజిక మాధ్యమాల్లో కూడా విస్తృతంగా పంచుకుంటున్నారు. ఉగాది పండుగ సందేశం అయిన కొత్త ఆశలు, కొత్త సంకల్పాలను ఆచరణలో చూపించిన దత్తాత్రి చర్య, సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. రైతు గౌరవాన్ని నిలబెట్టేలా, వ్యవసాయం ప్రాధాన్యతను గుర్తుచేసేలా ఈ సంఘటన నిలిచిపోనుంది.

## బడ్జెట్‌లో జర్నలిస్టులకు 'మొండిచేయి'!

* **సంక్షేమాన్ని విస్మరించిన సర్కార్‌పై TWJF ఆగ్రహం**
* **అక్రెడిటేషన్లు లేవు.. హెల్త్ కార్డుల ముచ్చటే లేదు**
* **చిన్న పత్రికల బిల్లులు ఆపడం అన్యాయం: మామిడి సోమయ్య**



హైదరాబాద్, మార్చి 20 (భారత శక్తి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి పైసా కేటాయించకుండా మొండిచేయి చూపడంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (TWJF) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదని TWJF రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మండిపడ్డారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బడ్జెట్ కేటాయింపుల్లో మీడియా రంగాన్ని పూర్తిగా విస్మరించడంపై ఆవేదన వ్యక్తం చేశారు.

* **అడ్రస్ లేని అక్రెడిటేషన్లు.. ఊసేలేని ఇళ్ల స్థలాలు:**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లయిన ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల ఊసే లేదని సోమయ్య విమర్శించారు. "అన్ని వర్గాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించిన ప్రభుత్వం.. జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తుందో చెప్పాలి. కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం" అని ధ్వజమెత్తారు. మీడియా అకాడమీకి బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోందన్నారు.

**చిన్న పత్రికల గొంతు నొక్కుతున్నారు..**

* కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి చిన్న, మధ్యతరహా పత్రికలను విస్మరిస్తున్నారని ఆయన ఆరోపించారు.
* గతంలో ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలి.
* సమాచార, పౌర సంబంధాల శాఖ (I&PR) ను నిర్వీర్యం చేయడం ఆపాలి.
* చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని పెంచాలి.

**పోరాటమే శరణ్యం!**

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే మీడియాపై పాలకుల నిర్లక్ష్యం తగదని, ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల డిమాండ్లను పెడచెవిన పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



## వైభవంగా 'హరిఓం ఎంటర్‌ప్రైజెస్' ప్రారంభం

* **ముఖ్య అతిథిగా పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.**


హయత్ నగర్, మార్చి 20 (భారత శక్తి) : తొరూర్ కోహెడ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన హరిఓం ఎంటర్‌ప్రైజెస్ & మంగళదీప్ మార్కెటింగ్ సంస్థను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు.

**వ్యాపార వృద్ధి చెందాలి:**

ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో నూతన వ్యాపార సంస్థలు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. సంస్థ యజమానులకు అభినందనలు తెలుపుతూ, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

**ఉపాధి కల్పనలో కీలకం**

స్థానికంగా ఇలాంటి సంస్థల ఏర్పాటు వల్ల యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తద్వారా ఆ ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహద పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంస్థ ప్రతినిధులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికి, కృతజ్ఞతలు తెలియజేశారు.



## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యం..

* **నూతన సిఐని మర్యాద పూర్వకంగా కలిసిన భవన నిర్మాణ కార్మిక సంఘం.**

జవహర్ నగర్, మార్చి 20 (భారత శక్తి) : శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని, నేరాల అదుపులో ఆధునిక సాంకేతికను ఉపయోగించి నేరస్తులను కటకటాల్లోకి నెడుతామని జవహర్ నగర్ ఎస్హెచ్వో ఎస్. సైదులు తెలిపారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు శుక్రవారం జవహర్ నగర్ నూతన ఇన్స్పెక్టర్గా సైదులు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ఇన్స్పెక్టర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ సంఘ నాయకులతో ఇన్స్పెక్టర్ సైదులు మాట్లాడుతూ జవహర్ నగర్ లో పేద మధ్య తరగతి జనాభా ఎక్కువగా ఉందని ప్రజల సంక్షేమం కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. నేరాల అదుపులో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య, గౌరవ అధ్యక్షులు కొయ్యాడ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, మరాటి బాబు, చెన్నారెడ్డి, వై. మల్లేష్, రమణారెడ్డి, ఐలయ్య, రాములు, రవి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది.. సుఖ సంతోషాలతో సాగాలి

* **జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా***
* **కలెక్టరేట్ సభా భవన్ లో ఘనంగా ఉగాది వేడుకలు**
* **పంచాంగ శ్రవణం..పఠనం చేసిన వేద పండితులు శ్రీ చక్రవర్తుల నాగాంజనేయ శర్మ**



వైఎస్ఆర్ కడప జిల్లా, మార్చి 19(భారత శక్తి) : శ్రీ పరాభవ నామ ఉగాది తెలుగు నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సాగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా ఆకాంక్షించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సభాభవన్ లో...దేవాదాయ ధర్మాదాయ శాఖ,పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని..వేద పండితులు శ్రీ చక్రవర్తుల నాగాంజనేయ శర్మ వారిచే పంచాంగ పఠనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా హాజరయ్యారు.అలాగే ఈ కార్యక్రమానికి అధికారులు సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా మాట్లాడుతూ ఈ తెలుగు సంవత్సరం అందరి కుటుంబాల్లో పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలన్నారు.అలాగే సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని అభిలశించారు. ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకమని సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు మరింత సంతృప్త స్థాయిలో అధికారులు అందజేయాలన్నారు. జిల్లా ప్రజలకు ఆమె శ్రీ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

* **పంచాంగ శ్రవణం**

కడపకు చెందిన శ్రీ చక్రవర్తుల నాగాంజనేయ శర్మ పంచాంగ శ్రవణం చేస్తూ ప్రతి ఏడాది చైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి నాడు తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. ఈ ఏడాదిని శ్రీ పరాభవ నామ సంవత్సరంగా జరుపుకుంటున్నామన్నారు.శ్రీ పరాభవ నామ సంవత్సరం అనగా మనిషిలో ఉన్న 'అహంకారం', 'గర్వం', 'స్వార్థం' పరాభవం పాలు కావడాన్ని ఇది సూచిస్తుందని అన్నారు. మనలోని కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అనే అరిషడ్వర్గాలను జయించి, వినయంతో ఉండాలని ఈసంవత్సరం మనకు బోధిస్తుందనీ అన్నారు. అహంకారంతో ఉన్న వ్యక్తులకు ఈ సంవత్సరం గట్టి గుణపాఠం నేర్పుతుందనీ. కానీ వినయంతో, నిజాయితీగా, ధర్మబద్ధంగా కష్టపడే వారికి అద్భుతమైన విజయాలను అందిస్తుందన్నారు. జ్యోతిష్య శాస్త్రంలో పరాభవ నామ సంవత్సరం చాలా ప్రత్యేకమైనదన్నారు.ఈ సంవత్సరం ఉగాది పచ్చడి కూడా ఆరురుచుల తోపాటు ప్రతికూలత అనుకూలత అనే రెండింటిని సమానంగా చూపుతుందన్నారు.ఎవరు అయితే సవాళ్లను అధిగమించి, సహనంతో ముందుకు సాగుతారో వారికి ఈ సంవత్సరం అదృష్టాన్ని ఇస్తుందన్నారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం అన్ని రంగాల వారికి శుభసూచకమని,కరవు కాటకాలు లేకుండా ప్రతి ఒక్కరూ భోగభాగ్యాలతో తులతూగుతారని, పంటలు బాగా పండేలా వాతావరణం అనుకూలిస్తుందన్నారు. జ్యోతిష్యము పంచాంగం అంటే భవిష్య శాస్త్రమని రాబోయే సంవత్సరంలో జరగబోయే కాల జ్ఞానం గురించి తెలుపుతుందన్నారు.ఈ కొత్త ఏడాదిలో అందరికీ శుభ ఫలితాలు రానున్నాయన్నారు. తప్పులు జరగకుండా ముందు జాగ్రతా చర్యగా మేల్కొలిపే శాస్త్రమే జ్యోతిష్య శాస్త్రం అన్నారు. సృష్టి కి పూర్వ ప్రపంచం చీకటి తో నిండి ఉందేదని ఈ చీకటిని పెద్ద అండం ఈ సృష్టికి మూలం అయిందన్నారు.ఈ అండం నుండి సౌర కుటుంబాలు,పాలపుంటలు, గ్రహాలు,నక్షత్రాలు ఉద్భవించాయన్నారు.చంద్రుణ్ణి వెంటపెట్టుకొని భూమి సూర్యుని చుట్టూ తిరుగుతూ ,గ్రహాల్ని సౌర మండలం చుట్టూ తిరుగుతూ సౌరమండలాల్ని పాలపుంతల చుట్టూ తిరుగుతూ పాలపుంతలన్నీ ధ్రువ మండలం చుట్టూ తిరుగుతూ ఉంటాయని గ్రహాల గురించి వివరించారు.సాంస్కృతిక కలలు ఆరోగ్యాన్ని విజ్ఞానాన్ని అందిస్తాయన్నారు. ప్రభుత్వాలకు అధికారులకు మధ్య సమన్వయం బాగా ఉంటుందన్నారు. భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు (ఆరు రుచులు) జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలకు సంకేతాలనీ. కొత్త ఏడాదిలో అడుగుపెట్టిన అందరూ మంచి, చెడు ప్రతి అనుభవాన్ని సమానంగా స్వీకరిస్తూ ముందుకెళ్లాలనేదే ఉగాది పచ్చడి తినడం వెనక ఉన్న పరమార్థం అన్నారు.అనంతరం రాశిఫలాల గురించి చదివి వినిపించారు. ముందుగా వేద పండితులు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పంచాంగాన్ని ఆవిష్కరించారు.

* **జిల్లాలో నలుగురు పండితులకు ఉగాది పురస్కారాలు ప్రదానం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది సనాతన ధర్మానికి విశేష సేవలు చేసిన వేదపండితులకు అర్చకులకు, కవులకు అందించే ఉగాది పురస్కారాలు 2026 జిల్లాకు చెందిన నలుగురికి వరించాయి. ఈ సందర్భంగా కడపకు చెందిన శ్రీ చక్రవర్తుల నాగాంజనేయ శర్మ,చాపాడు మండలం అల్లాడపల్లి గ్రామానికి చెందిన శ్రీ భరత్ కుమార్ శర్మ, బద్వేలు మండలానికి చెందిన శ్రీ రాజా రమేష్ శర్మ, ఒంటిమిట్ట మండలానికి చెందిన చెందిన శ్రీ కె చంద్రశేఖర్ లకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి రూ.10,116 లు పారితోషికం, ప్రశంసా పత్రం, కండువాలను జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అధికారులతోలతో కలిసి అందజేశారు.అనంతరం ఉత్తమ అర్చకులు వేదపండితులకు,కవులకు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా సత్కారం చేశారు.

* **అలరించిన సాంప్రదాయ, సాంస్కృతిక,కవి సమ్మేళన కార్యక్రమాలు**

ఉగాది వేడుకల్లో నృత్య తరంగిణి ప్రొద్దుటూరు బృందం చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. అనంతరం వారిని జిల్లా జాయింట్ కలెక్టర్ సత్కరించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉగాది కోకిల అనే కవిత శీర్షిక పై గంగుల రామచంద్రరావు కవి సమ్మేళనం చదివి వినిపించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ,పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి, సంప్రదాయ ప్రసాదాలను సభికులందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో.. దేవాదాయ సహాయ కమిషనర్ సి శంకర్ బాలాజీ,ద్వామా పిడి ఆదిశేషా రెడ్డి, పర్యాటకశాఖ అధికారి సురేష్ ,అధికారులు,రమణమ్మ, జోయల్ విజయ్ కుమార్,శ్రీనివాసులు,శ్రీధర్, కలెక్టరేట్ ఏఓ విజయ్ కుమార్,సెక్షన్ సూపర్ ఇన్ టెన్ డెంట్లు,అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట రాములవారి కల్యాణానికి
# రాష్ట్ర గవర్నరు, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆహ్వానం

విజయవాడ, మార్చి 20 (భారత శక్తి) : కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీకోదండరామాలయ శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన ప్రతిష్టాత్మకంగా జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని గురువారం టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ను విజయవాడలోని గవర్నర్ బంగ్లాలో శాలువతో సన్మానించి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ముఖ్యమంత్రిని అమరావతిలోని సిఎం స్వగృహంలో శాలువతో సన్మానించి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. టిటిడి వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఈవో వెంట ఆలయ డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఇతర అధికారులు ఉన్నారు.





# మల్లు భట్టి విక్రమార్క ప్రసంగం కొనసాగుతుండగానే... బీఆర్ఎస్ వాకౌట్

హైదరాబాద్, మార్చి 20 (భారత శక్తి) : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు అసెంబ్లీలో తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించగానే.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఊహించని రీతిలో నిరసన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ప్రజల 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందని అంటూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమ చెవుల్లో రంగు రంగుల పువ్వులు పెట్టుకుని సభలోకి వచ్చారు. బడ్జెట్ ప్రసంగం మొదలవ్వగానే బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి? నిరుద్యోగ భృతి ఎక్కడ? రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు. భట్టి విక్రమార్క ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నేతలు, అనంతరం నిరసనగా సభ నుండి వాకౌట్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ గేట్ వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. "పెళ్లి చేసుకునే ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. ఇది పేద మహిళలను వంచించడమే" అని ధ్వజమెత్తారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని, యువతను నట్టేట ముంచిందని ఆరోపించారు. ఈ బడ్జెట్ లో రైతులు, మహిళలు, నిరుద్యోగులకు కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని, ఇది కేవలం అంకెల గారడీ మాత్రమేనని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు.

## ఆన్‌లైన్ జూదానికి చెక్... మరో 300 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం వేటు

ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం తన ఉక్కుపాదాన్ని కొనసాగిస్తోంది. దేశవ్యాప్తంగా అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న మరో 300 గ్యాంబ్లింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లను తాజాగా బ్లాక్ చేసింది. దీంతో ఇప్పటివరకు బ్లాక్ చేసిన వాటి సంఖ్య 8,400కు చేరిందని ప్రభుత్వ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. బ్లాక్ చేసిన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లు, రౌలెట్, స్లాట్స్ వంటివి అందించే ఆన్‌లైన్ క్యాసినోలు, బెట్టింగ్ ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి. వీటితో పాటు సట్టా/మట్కా నెట్‌వర్క్‌లు, నిజమైన డబ్బుతో ఆడే కార్డ్ గేమ్ యాప్‌లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. గతేడాది ఆగస్టులో పార్లమెంట్ ఆమోదించిన 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025' కింద ఈ చర్యలు తీసుకుంటున్నారు. 2025 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త చట్టం తర్వాతే సుమారు 4,900 వెబ్‌సైట్లను బ్లాక్ చేయడం గమనార్హం. ఈ చట్టం ప్రకారం... పోకర్, రమ్మీ, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి నిజమైన డబ్బుతో కూడిన గేమ్‌లను అందిస్తే మూడేళ్ల వరకు జైలు శిక్ష, భారీ జరిమానాలు విధిస్తారు. ఈ పరిశ్రమను నియంత్రించేందుకు 'ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా'ను కూడా ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడం, యువత వ్యసనాలకు బానిసలు కావడం, కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలకు పాల్పడటం వంటి ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన చర్యలు చేపట్టింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) కూడా 'గేమింగ్ డిజార్డర్'ను ఒక ఆరోగ్య సమస్యగా గుర్తించింది. అయితే, ఈ చట్టం అన్ని ఆన్‌లైన్ గేమ్‌లను వ్యతిరేకించడం లేదు. ఈస్పోర్ట్స్, సురక్షితమైన సోషల్, ఎడ్యుకేషనల్ గేమ్‌లను ప్రోత్సహిస్తోంది. లాభాల ఆశ చూపి వినియోగదారులను దోపిడీ చేసే బెట్టింగ్, గ్యాంబ్లింగ్ గేమ్‌లకు, నైపుణ్యాన్ని పెంచే గేమ్‌లకు మధ్య స్పష్టమైన తేడాను ఈ చట్టం చూపిస్తోంది.

## విద్యావిధానంలో మార్పులు... ఇక టెన్త్ పరీక్షలు ఉండవు

హైదరాబాద్, మార్చి 20 (భారత శక్తి) : ఫోన్ ట్యాపింగ్ అరెస్టులు, సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి వ్యవహారం, విద్యా విధానం అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడిన ఆయన, విద్యా విధానంలో కీలక మార్పులు తెస్తున్నామని స్పష్టం చేశారు. ఇక టెన్త్ పరీక్షలు ఉండవని చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే విధానం ఉంటుందని, దీనిని మున్ముందు అమలుచేస్తామని అన్నారు. మూసీ ప్రక్షాళన ఆగదని, ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. జగిత్యాలకు చెందిన తమ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి వ్యవహారాన్ని టీపీసీసీ అధ్యక్షుడు, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ చూసుకుంటారని తెలిపారు. అటు, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు కొనసాగుతాయని తెలిపారు. చట్టప్రకారమే ఈ దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు. విద్యావిధానంలో మార్పులు చేస్తున్నామని, ఇక పదో తరగతి బోర్డు పరీక్షలు ఉండబోవని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు ఏవని విపక్షాలు ప్రశ్నిస్తుండటంపై కూడా ముఖ్యమంత్రి స్పందించారు. విచారణ జరపకుండానే అరెస్టులు చేయలేం కదా అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని హరీశ్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావుకు సిద్దిపేటకు చెందిన చక్రధర్ కేసులోనే క్లీన్ చిట్ వచ్చిందని తెలిపారు. పదేళ్లు బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లు చేసిన తప్పులకు చెవిలో పువ్వులు కాదని, వీపుపై బండలు పెట్టాలని అన్నారు. ఫార్ములా ఈరేసు కేసులో విచారణకు ఇటీవల కేంద్రం అనుమతి ఇచ్చిందని, ఇప్పటికే అరవింద్ కుమార్‌ను సస్పెండ్ చేశామని అన్నారు.

## ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు... ఐఆర్‌జీసీ అధికార ప్రతినిధి మృతి

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) మరోసారి ఇరాన్‌పై విరుచుకుపడింది. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) అధికార ప్రతినిధి, పబ్లిక్ రిలేషన్స్ హెడ్ అలీ మహ్మద్ నయినీని హతమార్చినట్లు శుక్రవారం ప్రకటించింది. గత రెండేళ్లుగా ఐఆర్‌జీసీకి ప్రధాన ప్రచారకర్తగా నయినీ పనిచేస్తున్నారని ఐడీఎఫ్ తెలిపింది. ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడులను ప్రోత్సహించేలా మధ్యప్రాచ్యంలోని ఉగ్రసంస్థలకు ఇరాన్ పాలన యంత్రాంగం యొక్క ఉగ్రవాద ప్రచారాన్ని వ్యాప్తి చేశారని ఆరోపించింది. మరోవైపు, పవిత్ర రంజాన్ మాసం చివరి గంటల్లో అమెరికా ఇజ్రాయెల్ ఉగ్రదాడిలో తమ అధికార ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ అలీ మహ్మద్ నయినీ 'అమరుడయ్యారని' ఐఆర్‌జీసీ ప్రకటించింది. ఇది పిరికిపంద చర్య అని, ప్రతీకారం తప్పదని హెచ్చరించింది. ఇటీవలి కాలంలో ఇజ్రాయెల్... ఇరాన్‌కు చెందిన పలువురు ఉన్నతాధికారులనే లక్ష్యంగా చేసుకుంటోంది. బుధవారం టెహ్రాన్‌లో జరిగిన వైమానిక దాడిలో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఎస్మాయిల్ ఖతీబ్‌ను హతమార్చినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. అంతకుముందు, ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ అలీ లారిజానీని కూడా హతమార్చినట్లు ప్రకటించింది. మార్చి 17న టెహ్రాన్‌లో జరిగిన దాడిలో లారిజానీ తన కుమారుడితో కలిసి మరణించినట్లు ఇరాన్ మీడియా కూడా ధృవీకరించింది. అంతేకాకుండా, బసిజ్ పారామిలిటరీ దళాల యూనిట్ కమాండర్ ఘోలామ్‌రెజా సోలేమానీని కూడా హతమార్చినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఇరాన్‌లో పౌర ప్రదర్శనకారులపై హింసకు, అణచివేతకు సోలేమానీ నాయకత్వం వహించారని ఐడీఎఫ్ ఆరోపించింది. ఇజ్రాయెల్ వరుస దాడులతో ఇరాన్ కీలక అధికారులను కోల్పోతుండటం మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తోంది.

## కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్లు.. బడ్జెట్‌లో తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన

హైదరాబాద్, మార్చి 20 (భారత శక్తి) : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, అభాగ్యులకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 'చేయూత' పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. శాసనసభలో 202627 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ తీపి కబురు అందించారు. ఈ నిర్ణయంతో, చాలా కాలంగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు పెద్ద ఊరట లభించినట్లయింది. తమ ప్రభుత్వం సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బడ్జెట్ కేవలం అంకెల గారడీ కాదని, క్షేత్రస్థాయిలో ప్రతి పేదవాడికి ప్రయోజనం చేకూరాలన్నదే తమ లక్ష్యమని ఆయన వివరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిరుపేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే తమ ప్రభుత్వ తపన అని, ఈ అదనపు పింఛన్ల మంజూరుతో లక్షలాది కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త పింఛన్ల పంపిణీకి ఎలాంటి ఆటంకాలు లేకుండా బడ్జెట్ లో తగినన్ని నిధులు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. ఇప్పటికే పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ, వార్డు స్థాయిల్లో అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా ఈ సామాజిక భద్రతా పింఛన్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న పింఛన్ లబ్ధిదారులకు అదనంగా ఈ రెండు లక్షల మంది చేరనున్నారు. ఈ చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో పాటు వివిధ చేతివృత్తుల వారు ఆర్థిక భరోసా పొందనున్నారు. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ, అర్హులైన అందరికీ న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.

## పట్టాలపైనే నిలిచిపోయిన హైదరాబాద్ మెట్రో రైళ్లు.. తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు!

హైదరాబాద్, మార్చి 20 (భారత శక్తి) : నిత్యం వేలాది మందిని గమ్యస్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రో రైలు సేవల్లో నేడు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా నగరంలో అత్యంత రద్దీగా ఉండే నాగోల్ రాయదుర్గం మార్గంలో సాంకేతిక లోపం తలెత్తడంతో రైళ్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో ఆఫీసులకు, కళాశాలలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఉదయం రద్దీ సమయంలో నాగోల్ నుండి రాయదుర్గం వెళ్లే మార్గంలో ఒక్కసారిగా మెట్రో రైళ్లు నిలిచిపోయాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సిగ్నలింగ్ వ్యవస్థలో లేదా విద్యుత్ సరఫరాలో తలెత్తిన సాంకేతిక సమస్యే దీనికి ప్రధాన కారణం. రైళ్లు స్టేషన్ల మధ్యలో, పట్టాలపైనే నిలిచిపోవడంతో లోపల ఉన్న ప్రయాణికులు ఉక్కపోతతో, ఆందోళనతో గడిపారు. రైళ్లు కదలకపోవడంతో ప్రయాణికులు మెట్రో కోచ్‌లలోనే సుమారు 30 నిమిషాల పాటు చిక్కుకుపోయారు. సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రయాణికులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. రైల్వే స్టేషన్లలో కూడా రద్దీ విపరీతంగా పెరిగిపోయి, ప్రయాణికుల మధ్య తోపులాట వంటి దృశ్యాలు కనిపించాయి. ముఖ్యంగా అమీర్‌పేట్, ప్రకాష్ నగర్, హైటెక్ సిటీ స్టేషన్లలో రద్దీని నియంత్రించడం సిబ్బందికి కష్టతరంగా మారింది. మెట్రో సాంకేతిక బృందం యుద్ధ ప్రాతిపదికన రంగంలోకి దిగి మరమ్మతులు చేపట్టింది. సుమారు 30 నిమిషాల కృషి తర్వాత సాంకేతిక లోపాన్ని సరిదిద్దారు. అనంతరం మెట్రో రైలు సేవలు తిరిగి ప్రారంభమయ్యాయని, ప్రస్తుతం సర్వీసులు యధావిధిగా నడుస్తున్నాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రయాణికులకు కలిగిన అంతరాయానికి సంస్థ విచారం వ్యక్తం చేసింది.

## దేశంలో రెండు రోజులు ఈద్.. కేరళలో నేడు, మిగతాచోట్ల రేపు!


హైదరాబాద్, మార్చి 20 (భారత శక్తి) : భారతదేశంలో ఈద్ ఉల్ ఫితర్ పండుగ ఈసారి రెండు వేర్వేరు తేదీల్లో జరగనుంది. కేరళలో ముస్లింలు శుక్రవారం పండుగ జరుపుకుంటుండగా, దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో శనివారం వేడుకలు నిర్వహించనున్నారు. శతాబ్దాలుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం శవ్వాల్ నెలవంక కనిపించడంలో తేడాలే ఈ వ్యత్యాసానికి కారణం. కేరళలోని పలు తీరప్రాంతాల్లో గురువారం సాయంత్రం నెలవంక కనిపించడంతో, శుక్రవారమే ఈద్ జరుపుకోవాలని స్థానిక మత పెద్దలు ప్రకటించారు. అయితే, ఢిల్లీతో సహా దేశంలోని ఇతర ప్రాంతాల్లో గురువారం నెలవంక కనిపించలేదు. దీంతో ముస్లింలు శుక్రవారం రంజాన్ మాసపు 30వ ఉపవాసాన్ని పూర్తి చేసి, శనివారం నాడు ఈద్ వేడుకల్లో పాల్గొననున్నారు. ముస్లింలు అనుసరించే హిజ్రీ క్యాలెండర్ చంద్రుడి గమనంపై ఆధారపడి ఉంటుంది. భౌగోళిక ప్రాంతం, వాతావరణ పరిస్థితుల వల్ల నెలవంక కనిపించే సమయం మారడం సహజం. అందుకే తేదీల్లో ఇలాంటి తేడాలు వస్తుంటాయి. తేదీలు వేరైనా పండుగ ఇచ్చే సందేశం మాత్రం ఒక్కటేనని ఫతేపురి మసీదు ఇమామ్ ముఫ్తీ ముకర్రం అహ్మద్ తెలిపారు. "ఈ పండుగ సందర్భంగా దేశంలో సోదరభావం, సామరస్యం పెరగాలని ప్రార్థిస్తున్నాం" అని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భద్రతా కారణాలతో కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే ఈద్ ప్రార్థనలపై ఆంక్షలు విధించారు. ప్రార్థనలను మసీదులకే పరిమితం చేయాలని అధికారులు సూచించారు. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో భారీ పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు.

## ఇరాన్‌ఇజ్రాయిల్ యుద్ధం: పెట్రోల్, డీజిల్ పై అధికారులను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి, మార్చి 20 (భారత శక్తి) : ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచ సరఫరా గొలుసుపై (గ్లోబల్ సప్లయ్ చైన్) తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎరువుల కొరత ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సంక్షోభం ముదరకముందే అప్రమత్తంగా వ్యవహరించాలని, అవసరమైన నిల్వల కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇంధన సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. ఇండక్షన్ స్టవ్‌లు, పైపుల ద్వారా గ్యాస్ సరఫరా (పీఎన్‌జీ), ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) వంటి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం ద్వారా ఇంధన భద్రతను పటిష్ఠం చేయాలని స్పష్టం చేశారు. ఎల్పీజీ సరఫరా వ్యవస్థను సమీక్షిస్తూ... గ్రామీణ, గిరిజన ప్రాంతాలతో పాటు విద్యా సంస్థలు, ఆలయాలకు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇదే సమావేశంలో, రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై కూడా ఆయన వరుసగా రెండో రోజూ సమీక్ష నిర్వహించారు. భారీ గాలులు, వడగళ్లతో కూడిన వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టం వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలు దెబ్బతిన్నాయని, దీని విలువ సుమారు రూ.40 కోట్లుగా ఉంటుందని తెలిపారు. అలాగే, 9 జిల్లాల్లోని 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, మామిడి, నిమ్మ, నారింజ వంటి ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్టు పేర్కొన్నారు. ఈ నష్టం విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేశారు. మొత్తం మీద రాష్ట్రవ్యాప్తంగా రూ.62 కోట్లకు పైగా పంట నష్టం వాటిల్లినట్టు అధికారులు నివేదించారు.

# అంతా బోగస్... తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన హరీశ్ రావు

హైదరాబాద్, మార్చి 20 (భారత శక్తి) : బడ్జెట్‌పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారని విమర్శించారు. అన్ని రంగాలకు మొండిచేయి చూపారని అన్నారు. ఈ బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది గుండుసున్నా అని ఎద్దేవా చేశారు. అంకెల గారడీ, మాటల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమీ లేదని అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పరిస్థితి బాగా ఉందని చెబుతున్నారని, మరోవైపు మూడేళ్లు కాకుండానే మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో స్కాంలు తప్ప స్కీములు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో అవినీతి జరిగిందని స్వయంగా మంత్రి కుమార్తె ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. బడ్జెట్‌ను చూస్తుంటే ఇదో బోగస్ బడ్జెట్ అని అర్థమవుతోందని హరీశ్ రావు విమర్శించారు. గతంలో నిధులు కూడా ఖర్చు చేయని పథకాలకు



మళ్లీ నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు. పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఈ ప్రభుత్వానికి టెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదని అన్నారు. ఇది కాంగ్రెస్ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వెనుక పిరాయింపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకుని భట్టి విక్రమార్క రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పడిపోయిందని అన్నారు. క్యూర్, రేర్, ప్యూర్ పేరుతో హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని మండిపడ్డారు. కూల్చడాల మీద ఉన్న ప్రేమ నిర్మించడంపై లేదని హరీశ్ రావు

# నగరంలో రెట్టింపు హడావుడి: అటు పారిశుద్ధ్యం.. ఇటు జనగణన!

* **చార్మినార్ పరిసరాల్లో మెరిసిన శుభ్రత**
* **వచ్చే ఏడాది జనాభా గణనకు పక్కా కసరత్తు**

హైదరాబాద్, మార్చి 20 (భారతశక్తి): మహానగరంలో అటు పండుగ సందడి, ఇటు కీలక పాలనాపరమైన కసరత్తుతో జీహెచ్ఎంసీ యంత్రాంగం నిమగ్నమైంది. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పాతబస్తీలోని చారిత్రక కట్టడాల వద్ద పారిశుద్ధ్య పనులు పూర్తికాగా.. మరోవైపు 2027 జనాభా గణనను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.






**ముస్తాబైన చారిత్రక పరిసరాలు:**

పవిత్ర రంజాన్ పండుగ వేళ చార్మినార్, మక్కా మసీదు వంటి ప్రాంతాలకు భక్తులు, సందర్శకులు పోటెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించింది.

* ప్రత్యేక డ్రైవ్: పరిసర ప్రాంతాల్లోని వీధుల శుభ్రత, చెత్త తొలగింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు.
* సులభతర ప్రయాణం: ప్రధాన రహదారులు, ఫుట్ పాత్‌లపై ఎటువంటి అడ్డంకులు లేకుండా క్లియర్ చేసి భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు.
* ప్రజల బాధ్యత: నగర పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలని, చెత్తను నిర్దేశిత డస్ట్‌బిన్‌లలోనే వేసి సిబ్బందికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

**జనగణనలో పొరపాట్లకు తావుండొద్దు:**

జనాభా గణన 2027 ప్రక్రియలో ఏ ఒక్కరినీ వదలకుండా, ఎక్కడా పునరావృతం (డూప్లికేషన్) కాకుండా సమాచారాన్ని సేకరించాలని జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ చంద్రకళ స్పష్టం చేశారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో 60 సర్కిళ్ల పరిధిలోని జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, పర్యవేక్షకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

**రెండు దశల్లో ప్రక్రియ:**

* తొలి అడుగు: మొదటి దశలో ఇళ్ల జాబితా సేకరణ, గృహ గణన నిర్వహిస్తారు.
* కీలక ఘట్టం: రెండో దశలో అసలైన జనాభా గణన చేపడతారు. మొదటి విడత పక్కాగా జరిగితేనే రెండో విడత సజావుగా సాగుతుందని ఆమె పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో జనాభా వివరాలు ఉన్నది ఉన్నట్లుగా ప్రతిబింబించాలని, నిబంధనలపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




సరూర్నగర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎన్. శ్రీశైలం యాదవ్ ను లింగోజిగూడ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఖిల్లా మైసమ్మ ఆలయ మాజీ చైర్మన్ కందికంటి శ్రీధర్ గౌడ్ డివిజన్ నాయకులు, ముస్లిం సోదరులు కలిసి శాలువా కప్పి శివుడి విగ్రహం జ్ఞాపికగా ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

ఎల్బీనగర్,మార్చి 20 (భారత శక్తి):

## ఆత్మీయ మిత్రుడిని సన్మానించిన చిన్ననాటి స్నేహితులు

ఎల్బీనగర్, మార్చి 20 (భారత శక్తి): హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె లింగం గౌడ్ ను నాగోల్ జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల సంగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నతంగా ఎదిగిన తమ చిన్ననాటి మిత్రుడికి వారంతా ఆత్మీయ సన్మానం చేశారు. నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సంయుక్త కార్యదర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్న పల్లె లింగం గౌడ్ నూతనంగా హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభపరిణామం అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. భవిష్యత్తులో పల్లె లింగం గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం (నోసా) అధ్యక్షుడు కందికంటి కన్నా గౌడ్ ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ సలహాదారులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు బిల్డర్ జిలకపల్లి శ్రీనివాస్ రెడ్డి, అనంతుల శ్రీనివాస్ రెడ్డి, డప్పు రాజు, ఉపాధ్యక్షులు సిద్ధి రమేష్, బొడ్డుపల్లి సురేష్, కార్యనిర్వాహక కార్యదర్శి నాల్ల ఉమా మహేశ్వర గుప్తా ప్రతినిధులు నల్ల ప్రభాకర్, మునిందర్ రెడ్డి, ప్రదీప్ కుమార్, వర్కాల బాలరాజ్ మెండు వెంకటరెడ్డి, నాళ్ల రాజేష్ గుప్తా శ్రీనివాస్ గుప్తా, రాజు సార్, కందికంటి కుమారస్వామి, గడ్డం యాదయ్య, పవన్, ఎడ్ల బాబు, ఉమాపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాప్రయోజనమే పరమావధిగా పనిచేయాలి: హైడ్రా రంగనాథ్..!

* **విధి నిర్వహణలో ప్రత్యేకత చాటుకోవాలి: గ్రూప్-1 అధికారులకు హైడ్రా కమిషనర్ దిశానిర్దేశం.**

హైదరాబాద్, మార్చి 20 (భారత శక్తి) : కష్టపడి చదువుకుని గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు తమ విధి నిర్వహణలో ప్రత్యేకతను చాటుకోవాలని, ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. శుక్రవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (MCRHRD) లో శిక్షణ పొందుతున్న గ్రూప్ 1 అధికారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగేలా పారదర్శకమైన చర్యలు ఉండాలని, అప్పుడే పరిపాలన సులభతరమవుతుందని పేర్కొన్నారు.

* **ఆక్రమణల తొలగింపుతో పెరిగిన విశ్వసనీయత:**

హైడ్రా ప్రారంభంలో ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ.. ఆరంభంలో సామాజిక మాధ్యమాల్లో సంస్థపై 70 శాతం ప్రతికూలత ఉండేదని, కానీ క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపడం ద్వారా ఇప్పుడు 85 శాతం మంది సానుకూలత వ్యక్తం చేస్తున్నారని రంగనాథ్ తెలిపారు. "చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. ఎన్ కన్వెన్షన్ వంటి భారీ కట్టడాల కూల్చివేత, ప్యాట్నీ నాలా ఆక్రమణల తొలగింపు ద్వారా హైడ్రా తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది. గతంలో ఉల్లంఘనలు స్పష్టంగా ఉన్నా చర్యలు తీసుకునే వారు కాదు, కానీ ఇప్పుడు ఆ ఒరవడి మారింది" అని ఆయన స్పష్టం చేశారు.



* **"చెరువుల పునరుద్ధరణ - వరద ముప్పు నివారణ"**

నగరంలో ఇప్పటికే మూడు చెరువులను పునరుద్ధరించామని, మరో 22 చెరువులను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వివరించారు. కాలువల్లో పూడికను భారీస్థాయిలో తొలగించడం వల్ల గత వర్షాకాలంలో నగరంలో వరద ముప్పు, నీటి మునక సమస్యలు తలెత్తకుండా చూడగలిగామని పేర్కొన్నారు. తొలుత విమర్శించిన వారే ఇప్పుడు ఈ చర్యలను అభినందిస్తున్నారని గుర్తుచేశారు.

**ప్రజలతో మమేకమైతేనే సత్ఫలితాలు:**


ప్రజావాణి ప్రాముఖ్యత: ప్రజల సాధకబాధకాలను తెలుసుకోవడానికి 'ప్రజావాణి' వేదిక ఎంతో ఉపయోగపడుతుందని, సమస్యలను పరిష్కరించుకుంటూ పోతే విధి నిర్వహణ సులభమవుతుందని హితవు పలికారు.

* అంకితభావం: ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో పనిచేయడమే తన విధానమని, అది మానసిక తృప్తినిస్తుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.
* అభ్యర్థుల స్పందన: హైడ్రా పనితీరు తమకు మార్గదర్శకంగా ఉంటుందని, ఆ సంస్థ కార్యకలాపాలను తాము నిశితంగా గమనిస్తున్నామని కొత్తగా ఎంపికైన అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## ఈటలకు పుట్టినరోజు..
## శుభాకాంక్షలు తెలిపిన లచ్చిరెడ్డి

* **పార్లమెంట్ సభ్యుడిని కలిసిన బీజేపీ నాయకులు**

వనస్థలిపురం, మార్చి 20 (భారత శక్తి) : మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈటలను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.



**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేతతో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో:

* నియోజకవర్గ నాయకత్వం: కొత్త రవీందర్ గౌడ్ (ఎల్బీనగర్ కన్వీనర్), శ్రీధర్ రావు (జిల్లా కౌన్సిల్ మెంబర్).
* డివిజన్ అధ్యక్షులు: విష్ణువర్ధన్ రావు (బి.ఎన్. రెడ్డి నగర్), క్రాంతి గౌడ్ (వనస్థలిపురం).
* మోర్చా ప్రతినిధులు: మహేష్ గౌడ్ (ఓబీసీ మోర్చా అధ్యక్షుడు), దుర్గాప్రసాద్ (ఎస్సీ మోర్చా కార్యదర్శి), సురేష్ కుమార్ (బీజేవైఎం అధ్యక్షుడు).

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విష్ణువర్ధన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కాంతారావు, శంకరయ్య గౌడ్, రవిశంకర్, సుధీర్, వెంకట్ రెడ్డి, చిన్న యాదవ్, ప్రభాకర్ యాదవ్, శంకరన్న, మధుసూదన్ రెడ్డి, కిషోర్ కుమార్, భార్గవ్ తేజ, యాచన్ రెడ్డి, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను
## ఆశీర్వదించిన పారిజాత నర్సింహారెడ్డి



శంషాబాద్, మార్చి 20 (భారత శక్తి) : శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ప్రవీణ్ కుమార్ రెడ్డి, వైష్ణవిల వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె నూతన వధూవరులను పుష్పగుచ్ఛంతో అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆమెతో పాటు నాయకులు పోరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు హాజరై సందడి చేశారు.

## టీఎన్జీవో కాలనీలో రూ. 3,200 కోట్ల భూమి రక్షణ

* **16 ఎకరాల ప్రభుత్వ స్థలానికి హైడ్రా ఫెన్సింగ్.**
* **ముసాయికుంట, గ్రీన్ బెల్ట్ ఆక్రమణలపై ఉక్కుపాదం..**



హైదరాబాద్, మార్చి 20 (భారత శక్తి) : రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం టీఎన్జీవో కాలనీలో అన్యాక్రాంతమవుతున్న సుమారు 16 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా (HYDRAA) స్వాధీనం చేసుకుంది. బహిరంగ మార్కెట్లో సుమారు రూ. 3,200 కోట్ల విలువ చేసే ఈ స్థలం చుట్టూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను నాటారు.

* **ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్రస్థాయి విచారణ**

గతంలో టీఎన్జీవో ఉద్యోగుల కోసం కేటాయించిన ఈ ప్రాంతంలో.. 2007 నాటి హెచ్ఎండీఏ (HMDA) లేఅవుట్ ప్రకారం 10 ఎకరాలను 'ముసాయికుంట'గా, 4 ఎకరాలను 'గ్రీన్ బెల్ట్' (హరిత మండలం) గా, మరో 2 ఎకరాలను ప్రభుత్వ పాఠశాల కోసం కేటాయించారు. అయితే, కొందరు ఉద్యోగ సంఘం ప్రతినిధుల ప్రోద్బలంతో ఈ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయంటూ 'ప్రజావాణి'లో వరుస ఫిర్యాదులు అందాయి.




* **ఉమ్మడి ఆపరేషన్‌తో చెక్**

ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన హైడ్రా, రెవెన్యూ మరియు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టింది. రికార్డులను పరిశీలించి ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారించుకున్న అనంతరం, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. మొత్తం 16 ఎకరాల భూమిని ఆక్రమణదారుల నుంచి విముక్తి చేసి, ఎవరూ లోపలికి ప్రవేశించకుండా ఫెన్సింగ్ వేసింది.

* **స్థానికుల హర్షం**

దశాబ్దాల కాలంగా కబ్జా కోరల్లో చిక్కుకున్న విలువైన భూమిని, ముఖ్యంగా చెరువు శిఖం (ముసాయికుంట), పాఠశాల స్థలాన్ని కాపాడటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన స్వల్ప కాలంలోనే స్పందించి, భూమాఫియాపై కఠినంగా వ్యవహరించిన హైడ్రా అధికారులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.